నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శనివారం 27 మే 2023

సూరారం జీపీని ఎంపీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామపంచాయతీని శుక్రవారం ఎంపీఓ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, గ్రామ కార్యదర్శి అంజలి తదితరులు ఉన్నారు.



కుదురుపల్లి జీపీని ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ఎంపీడీఓ ఏ రవీంద్రనాథ్ శుక్రవారం కుదురుపల్లి గ్రామపంచాయతీని తనిఖీ చేయడం జరిగింది . గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని, పల్లెప్రకృతివనం, పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. ఆయన వెంట ఉపాధి హామీ ఏపీఓ రమేష్, గ్రామ సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.



కేసీఆర్ లేకుంటే తెలంగాణ భవిష్యత్ అంధకారమే

బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు
దేశానికి రోల్ మోడల్ తెలంగాణ
మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లేకుంటే తెలంగాణ భవిష్యత్తు అంధకారం అవుతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్, పోచంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను కార్యకర్తలతో కలిసి వారు ఉత్సాహంగా నిర్వహించారు. బొమ్మకల్, చిట్యాల, గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం గ్రామాల ఎంపీటీసీల పరిధిలోని కార్యకర్తలతో మంత్రి ఫోటోలు దిగి, ఆయా గ్రామాల్లోని అభివద్ధి పనులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. 75 ఏళ్ల కాంగ్రెస్, ప్రస్తుత బీజేపీ కేంద్ర పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ నేతల మాయ మాటలు నమ్మొద్దని హితవు పలికారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు త్రాగు నీరు, సాగు నీరు కోసం హరి గోసపడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో అటువంటి దాఖలాలు లేవని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకంతో త్రాగునీరు అందిస్తూ, కాళేశ్వరంతో గ్రామాల్లోని చెరువులు నింపి, రెండు పంటలకు సాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించి, కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిన కేసీఆర్ ప్రభుత్వం రూ. 10 వేల కోట్ల నష్టంతో వడ్లు కొంటున్నామని స్పష్టం చేశారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఎకరానికి రూ. 10 వేల చొప్పున చెల్లిస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 3 వేలు కూడా నష్టపరిహారం ఇవ్వని ప్రభుత్వాలు, మన రాష్ట్రంలో 20 నష్టపరిహారం ఇవ్వాలని ఆయా పార్టీల నాయకులు అడగడం సిగ్గుచేటన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కేసీఆర్ పాలనలోనే భూముల విలువ అమాంతం పెరిగిందన్నారు. ప్రతి మండలానికి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తూ, ఒక్కోక్క విద్యార్థికి లక్ష రూపాయలు ఖర్చు చేస్తూ, కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందన్నారు. మహిళల ఆర్థిక అభివద్ధికి ప్రత్యేక ఉపాధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి తండా నుండి 50, గ్రామం నుండి 100 మంది చొప్పున మహిళలకు టెక్స్టైల్స్ రంగంలో శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. సంవత్సరంలోగా రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు కట్టిస్తామని, అందుకోసం దశల వారీగా రూ. 3 లక్షలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పలు అభివద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తున్నాయనిఅన్నారు. రైతులు 24 గంటల ఉచిత విద్యుత్తు కోసం రూ. 10 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. 63 లక్షల మంది రైతులకు బంధు కోసం రూ. 60 వేల కోట్ల వెచ్చిస్తుందని తెలిపారు. పస, పని, సత్తా లేని కాంగ్రెస్, బీజేపీ సన్యాసులు చౌకబారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులను



సూటిగా ప్రశ్నిస్తున్నా.. మీ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కేసీఆర్ పథకాలకు ధీటుగా అమలైతే చెప్పండి, వెంటనే వాటిని మన రాష్ట్రంలో సైతం అమలు చేస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా, అభివద్ధిని బీజేపీ అడ్డుకుంటుందని విమర్శించారు. ఎర్రబెల్లి రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాడని ప్రశంసించారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కార్యకర్తలు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషాదయాకర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, వైస్ ఎంపీపీ కల్పన, నాయకులు శ్రీరామ్ సంజయ్ కుమార్, ముత్తినేని శ్రీనివాస్, జాటోత్ నెహ్రూ నాయక్, కేతిరెడ్డి సోమ నరసింహారెడ్డి, ఏదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్ నాయక్, బానోత్ సోమన్న, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి వరదలపై ప్రణాళిక లేని ప్రభుత్వం

సీపీఐ(ఎం)
రాష్ట్ర కమిటీ సభ్యులు
రవికుమార్

నవతెలంగాణ-వాజేడు



గోదావరి వరదల పై ప్రభుత్వానికి ప్రణాళిక, ముందుచూపు లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. శుక్రవారం మండపాక హరిత హెూటల్‌లో జిల్లాకమిటి, దబ్బకట్ల లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం లో రవికుమార్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి వరదల పై నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నాయని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్, వర్షాకాలం లో వర్షపాతం ఎక్కువగా వుండటం వల్ల వాజేడు మండలంలో గత సంవత్సరం వరదలలో 13 గ్రామాలు ముంపునకు గురికాగా,30 గ్రామాలకు రహదారి, విద్యుత్తు సౌకర్యాలు లేక వరదల సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ముంపునకు గురైన ప్రజలను పునరావాస కేంద్రాలకులకు తరలించేందుకు సౌకర్యల కల్పించటంలో ప్రభుత్వం అధికారులు అంటి ముట్టనట్లు వ్యవహారించారని అన్నారు. కుండపోత వర్షం లో బరకాలే ఆధారం అయ్యాయని, ముంపు ప్రజలకు సౌకర్యాలు కల్పించటం లో,స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు నియోజకవర్గ కేంద్రాలకే పరిమితమయ్యారని విమర్శించారు. నేటి వరకు ముంపు ప్రజలకు పునరావాస సహాయం అందివ్వటం లో ప్రభుత్వం, ఎమ్మెల్యే, ఎంపీలు పట్టించుకోలేదని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. అయినా నేటివరకు పునరావాసం పూర్తిస్థాయిలో ఇవ్వలేదని అన్నారు. గత వరదలను దష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సూడి కష్ణారెడ్డి మాట్లాడారు. సీపీఐ(ఎం), తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, ఆధ్వర్యంలో పోరాడి తునికాకు బోనస్ నిధులు సాధించుకుంటే, అధికారులు పంపిణిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటికే పంపిణి ప్రారంభమైందని, ములుగు జిల్లాలో ఇప్పటి వరకు ఒక్కరి ఖాతాలో రూపాయి బోనస్ కూడా పడలేదని, ఫారెస్ట్ అధికారులు ఇకనైనా స్పందించి తునికాకు బోనస్ నిధులు పంపిణికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు బీరెడ్డి సాంబాశివా, రాజేందర్, కొప్పుల రఘుపతిరావు, కుమ్మరి శ్రీను,గ్యానం వాసు, పొందిల్లా చిట్టిబాబు, గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, ఎండీ దావుదు, చిన్నబచ్చల కష్ణబాబు తదితరలు పాల్గొన్నారు..



ఈ నెల 31న కార్మిక యుద్ధభేరి

విజయవంతం చేయాలి : ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ -హనుమకొండ

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 31న జరిగే కార్మిక యుద్ధభేరిని విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈనెల 31న సాయంత్రం 5గంటలకు హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం ఆవరణలో కార్మిక యుద్ధభేరి నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో పాటు జిల్లా మంత్రులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని పార్టీ శ్రేణులు, కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మే మాసమంతా కార్మిక చైతన్య మాసంగా నిర్వహి స్తున్నామని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన కార్మిక చైతన్య మాసోత్సవం వల్ల కార్మిక విభాగం ద్వారా 6,914మంది కార్మికులకు లబ్ధి జరిగింది అని తెలి పారు. కార్మికుల సంక్షేమం కోసం 33జిల్లా కేంద్రలలో కార్మిక భవనానికి స్థలంను సీఎం కెసిఆర్ మంజూరు చేశారని అన్నారు. అనారో గ్యంతో బాధపడుతున్న కార్మికులకు 23రకాల వ్యాధులకు పరీక్షలు ఏడాది పాటు చేస్తామని అన్నారు. కార్మికుల పిల్లలను రెసిడెన్సీ, ప్రభుత్వ పాఠశాలలో చేర్చి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించడానికి పాటుపడితే కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతుందని ఎద్దేవా చేశారు. యుద్ధభేరికి జిల్లాలోని అన్ని కార్మిక సంఘాలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో ప్రధానంగా విభజన హామీలు నెరవేర్చాలని గ్రామీణ ఉపాధితో పాటు పట్టణ ఉపాధి చట్టం కూడా అమలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజు వివిధ కార్మిక సంఘాల నాయకులతోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు సి ఆర్ నగర్ బాములగడ్డ 21 వ వార్డు హనుమాన్ నగర్‌లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పరిశీలించారు. కాలనీల్లో సమస్యల గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, డ్రైనేజీలలో పూడిక మట్టిని తీసే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటి మరియు పురపాలక సంఘ మంత్రి కేటీఆర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారి ఆదేశానుసారం భూపాలపల్లి పట్టణంలో పలు అభివద్ధి పనులు చేపడుతూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు చెత్తాచెదారం నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం వేయకూడదని సూచించారు. ఇంటిపరిసర ప్రాంతాల్లో ఉన్న నీటి తొట్టిలు, కూలర్లు, పాత వస్తువుల్లో ఉండే నీటిని నిలువ లేకుండా చూసుకోవా లేకుండా చూసుకోవాలన్నారు. ఎండాకాలంలో తాగునీటి సమస్యలు లేకుండా నీళ్ల ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటినందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, కౌన్సిలర్లు పిల్లలమర్రి శారద నారాయణ, జక్కం రవికుమార్, కవి రచయిత సీనియర్ నాయకులు కొలుగూరి సంజీవరావు, మున్సిపల్ అధికారులు వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి సుడిగాలి పర్యటన





మంగపేట, ములుగులో పలు అభివద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట /ములుగు

రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిషు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాతోడ్ శుక్రవారం మంగపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. మండలంలోని బాలన్నగూడెంలో పాఠశాల భవనం, మండల కేంద్రంలో రెవిన్యూ గెస్ట్ హౌజ్, జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్, వత్తి ఎన్జీఓ ఆధ్వర్యంలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆదివాసీ సమ్మక్క-సారక్క రైతు వత్తిదారుల కంపెనీ చిల్లీ ప్రాసెస్ యూనిట్ ను మంత్రి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి, జిల్లా రెవిన్యూ అధికారి కూతాటి రమాదేవి, ట్రైకార్ చైర్మన్ రామచంద్రునాయక్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవాల అనంతరం మండల కేంద్రంలోని చిల్లీ ప్రాసెస్ యూనిట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ములుగు జల్లాలో ఎన్నో అభివద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా పై ప్రత్యేక అభిమానం ఉంది కాబట్టే ఇక్కడ వేల కోట్ల రూపాలయ అభివద్ధి సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. ఏజన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా మంగపేట మండలంలో నేడు వందల కోట్లతో ఏర్పాటు చేసిన పాఠశాల అదనపు గదుల నిర్మాణం, రెవిన్యూ గెస్టు హౌజ్, జీసీసీ ఆధ్వర్యంలో భారత్ పెట్రోల్ బంక్, వత్తి ఎన్జీవో ఆధ్వర్యంలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సహకారంతో చిల్లీ ప్రాసెస్ యూనిట్ లను ప్రారంభించి మండల ప్రజలకు అంకితమిచ్చినట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ మండల అభివద్ధికి మరిన్ని నిధులు మంజూరీ చేసి అభివద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా, మండల నాయకులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జాకారంలో జీసిసి ఫీలింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన

ములుగు మండలంలోని జాకారంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ట్రైకార్ చైర్మెన్ రాంచెంద్రు నాయక్, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ వాల్య నాయక్, ఐటీడీఏ పీవో అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠి, జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతిలతో కలసి జిసిసి ఫీలింగ్ స్టేషన్ నిర్మాణ పనుల గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. కాగా గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సత్యవతి రాథోడ్,ట్రై కార్ చైర్మెన్ రాంచెంద్రు నాయక్, జిసిసి చైర్మన్ వాల్య నాయక్‌లకు ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, డిఆర్ఓ కే రమాదేవి, ములుగు జడ్పిటిసి సకినాల భవాని,ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి,ఎంపీటీసీ రాధిక, డిసిసి డిఎం ప్రతాపరెడ్డి, డిటిడిఓ దేశిరామ్,జిసిసి మేనేజర్ శ్రీనివాస్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఇక్బాల్,జాకారం సర్పంచ్ దాసరి రమేష్, మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రామ్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ నాగ జ్యోతి, ములుగు టౌన్ చెన్న విజయ్, కోగిల మహేష్, సాగర్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి



ఎమ్మెల్యే గండ్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందు బీఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పిడిసిల్ల, కాసులపాడ్, బంగ్లాపల్లి, మొగుళ్ళ పల్లి గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో చాలా మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతంగా పూర్తి ఐనట్లు తెలిపారు. నేడు మండల కార్యకర్తలతో సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో గడిచిన రెండు దఫాలుగా ఎంతో అభివద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇప్పుడున్న పరిస్థితులలో కూడా మంత్రి కేటీఆర్ ప్రత్యేకత చొరవతో నిధులను తీసుకొచ్చుకొని అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. మారుమూల గ్రామాలకు లింక్ రోడ్లు వేసుకొని,పరకాల నుంచి మొగుళ్ళపల్లి కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మించుకొని, మండలంలో చెక్ డ్యాములు తదితర వ్యవసాయ అవసరాల అంశాలను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామన్నారు. సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలు విస్తతంగా ప్రచారం చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో మన పక్కా రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఒకే సారి మొదలైనాయని నేడు జలకళ సంతరించుకుని కాళేశ్వరం పరవళ్లు తొక్కుతుంటే పోలవరం ప్రాజెక్టు పునదిలోనే ఆగిపోయిందన్నారు. రైతులకు రైతు బీమా, రైతు బంధు, దళితులకు దళిత బంధు పథకం ద్వారా వారి కుటుంబాల్లో కొత్త వెలుగులు ప్రసాదించిన ప్రభుత్వమన్నారు. గ్రామాల్లో అక్కడక్కడ పార్టీ విభేదాలు ఉన్నాయని నా దష్టికి వచ్చిన క్రమంలో ప్రతి ఒక్కరిని కలుపుకోవాలనే సదుద్దేశంతో నాయకులకు పలుమార్లు సూచించడం జరిగిందన్నారు. గడిచిన ప్రతి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండలమన్నారు. అదాని అంబానీలకు కొమ్ము కాస్తూ ప్రశ్నించే రాష్ట్రాలపై ఈడి సిబిఐ లతో రాజకీయం చేస్తున్న బిజెపి పార్టీకి ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసి డబ్బుతో ప్రజలను మభ్యపెట్టి మరోమారు కేంద్రంలో అధికారంలోకి రావాలకునే బీజేపీ విష ప్రయోగం పట్ల గ్రామాలలో బిఆర్ ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు, ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి సదయ్య, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు,వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిప్పంటుకొని వరిపంటలు దగ్ధం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పదేకరాల నిలువు వరిపంటలు బుగ్గిపాలైన సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల, బాధిత రైతులు రంగు సంపత్, కామ వెంకటేష్,మంథని సారయ్య,తోట రమేష్ పూర్తి కథనం ప్రకారం ఆరుగాలం కష్టపడి లక్షల పెట్టుబడులు పెట్టి కోతకొచ్చిన దశలో (ప్రమాదవశాత్తు) అకస్మాత్తుగా పొలాల్లో మంటలు చెలరేగి నిలువున్న పదేకరాల వరిపంటలు అగ్నికి ఆహుతైయ్యాయని కన్నీరుమున్నీరైయ్యారు.రేపోమాపో కోస్తామనుకునే నిండుగా వరిగింజలున్న పొలాలు మంటల్లో కాలిపోవడంతో తమకు దాదాపు రూ.10 లక్షల నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికంగా ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకొంటున్నారు.లేదంటే తమ బతుకులు రోడ్డుపాలై ఆత్మహత్యలే చర్యన్యమని వాపోయారు.





దగ్ధమైన ఆయిల్ పామ్ పంటలను అధికారుల పరిశీలన

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని రేపాక గ్రామంలో రైతు బోయిని రాజయ్య ఆయిల్ పామ్ పంట, మొక్కజొన్న పంటలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం కాగా , ఆ ఆయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సంజీవ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును రాజయ్యను అడిగితెలుసుకున్నారు. రైతులకు ధైర్యాన్ని నింపారు. నష్టాన్ని అంచనా వేసి జిల్లా ఉన్నత అధికారులు,రాష్ట్ర ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించి నష్టపరిహారం వచ్చేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బోయిని తిరుపతి రాజ్, సువెన్ ఆగ్రోస్ కంపెనీ ప్రతినిధి యుగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా... బీడీ ఆకు సేకరణ

నగదు చెల్లింపులు చేపట్టాలని కూలీల వేడుకోలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండల వ్యాప్తంగా బీడీ ఆకు సేకరణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ఒక పంటగా పేర్కొనే బీడీ ఆకు సేకరణ ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. మండలంలోని పస్రా అటవీ రేంజ్ పరిధి రెండు ఆకు సేకరణయూనిట్లు కర్లపల్లి, పస్రా ఉన్నాయి. కర్లపెల్లి ఆకు సేకరణ యూనిట్ పరిధిలో అమతండా, లక్ష్మీపూర్, సంద్రగూడెం, గాంధీ నగర్, మొద్దుల గూడెం, పాపయ్యపల్లి, చంద్రు తండా, బాలాజీ నగర్, కర్లపల్లి, గ్రామాల ద్వారా తునికి ఆక సేకరణ కేంద్రాలనుఏర్పాటు చేసి కూలీలు సేకరించి తీసుకువచ్చిన ఆకు కట్టలను ఖరీదు చేసి వరుస క్రమంలో పెడుతుంటారు. ప్రస్తుతం మొద్దుల గూడెం చంద్రు తండా, బాలాజీ నగర్, కర్ల పెల్లి ఆకు సేకరణ యూనిట్ సేకరణ లక్ష్యం 700 స్టాండర్డ్ బ్యాగులు కాగా ఇప్పటివరకు 385 స్టాండర్డ్ బ్యాగుల సేకరణ జరిగినట్లు యూనిట్ ఇన్‌చార్జి డిప్యూటీ రేంజర్ శోభన్ తెలుపుతున్నారు. త్వరలో లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా ఆకు నాణ్యతకై ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. పస్రా యూనిట్ పరిధిలో సోమల గడ్డ, దుంపల్లిగూడెం, పసర వన్, పస్రా-2, సల్వాయి, బుస్సాపూర్, లక్నవరం, దుబ్బగూడా, ఎల్బీనగర్, నల్ల గుంట గ్రామాల లో తునికి ఆకు సేకరణ కేంద్రాల ద్వారా ఆకులు సేకరించాల్సి ఉండగా ప్రధానంగా సోమలగడ్డ దుంపెల్లి గూడెం పస్రా-1, పస్రా-2 ద్వారా 700 స్టాండర్డ్ బ్యాగులు లక్ష్యం కాగా



ఇప్పటివరకు 693 స్టాండర్డ్ బ్యాగుల ఆకులు సేకరించినట్లు యూనిట్ ఇన్‌చార్జి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ యూనిట్లో ఇంచుమించు ఎంచుకున్న టార్గెట్ దగ్గర పడటంతో యూనిట్ అధికారులు మరియు ఆకు సేకరణ విభాగం గిర్దవర్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా గతంలో మాదిరిగానే ఈసారి కూడా ఆకు సేకరణ కూలీలకు నగదు చెల్లింపులు చేయాలని కూలీలు కోరుతున్నారు. కానీ ప్రభుత్వ నిబంధన ప్రకారం ఈ సంవత్సరం కూలీలకు ఇచ్చే పేమెంట్ రూపాయలను ఆన్లైన్ విధానంలో కూలీల ఖాతాకు బదిలీ చేయాలని నిబంధన పెట్టారు. ఈ విధానాన్ని కూలీలు వ్యతిరేకిస్తున్నారు. బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం వల్ల వివిధ రకాల రుణాలు తీసుకున్న కూలీల డబ్బులను రుణాల్లో జమ చేసుకునే అవకాశం ఉన్నందున అలాంటి పద్ధతికి స్వస్తి పలికి నగదుగా ఇవ్వాలని కూలీలు అంటున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే పేమెంట్లు చేస్తామని అధికారులు తెలుపుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నారు.

ఆకు డబ్బులు నగదుగా ఇవ్వాలి

ప్రభుత్వానికి విక్రయించిన బీడీ ఆకుకు సంబంధించిన డబ్బులను గతంలో మాదిరిగా నగదుగా ఇచ్చినట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఖాతాలు జమ చేసినట్లయితే గతంలో తాము తీసుకున్న వ్యవసాయ రుణాల్లో బ్యాంకు అధికారులు జమ చేసుకోవడం వల్ల తాము నష్టపోతాం. ఈ నిర్ణయం సరైంది కాదు. ఖాతాలో తమ చేయడం వల్ల ప్రస్తుత అవసరాలకు డబ్బు వినియోగంలోకి రాకుండా ఇబ్బందుల పాలవుతాము ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. ఖాతాలో జమ చేసే విధానాన్ని రద్దు పరిచి నేరుగా నగదు ఇచ్చే విధంగా అధికారులను ప్రోత్సహించాలి.



: తేజావత్ సుక్య, గాంధీనగర్, బీడీ ఆకు సేకరణ కూలి

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
శనివారం 27 మే 2023

ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొట్టాలి



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొట్టాలని ఎంపిడిఓ నరసింహ మూర్తి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని మల్లారం గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ హాజరై ప్లాస్టిక్ కాలుష్యంపై గ్రామ ప్రజలకు అవగాన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని,ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్ర చెరువులో వ్యర్థాల తొలగింపు



నవతెలంగాణ-మహాదేవపూర్

పర్యావరణహిత జీవనశైలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహాదేవపూర్ ఎంపీపీ బి.రాణీబాయి రామారావు అధ్వర్యంలో ఎర్ర చెరువులోని వ్యర్థాలను తొలగించారు. ఎర్ర చెరువులోని ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు చెరువులోని పాలసంద్రం మొక్కలను కొట్టివేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీంద్రనాథ్, సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ రమేష్, కార్యదర్శి సమ్మయ్య, గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యం : మంత్రి



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఏజెన్సీలోని ప్రజలకు కార్పొరేట్‌స్థాయిలో వైద్య సేవలు మరింత చేరువయ్యేలా విస్తృత పరుస్తామని స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రి ఆవరణలో తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌ను జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ సీతక్క, ట్రైకార్ చైర్మన్ రాంచంద్రునాయక్, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ వాల్యానాయక్, ఐటీడీఏ పీవో అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టం ఇలా త్రిపాఠి, జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతిలతో కలసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక ఆస్పత్రిలో మాత శిశు ఆస్పత్రిని ఇప్పటికే నిర్మించుకుని ఉన్నామని, ఇప్పుడు అదనం రూ.1.20కోట్లతో తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌ను ప్రజల సేవలోకి తీసుకువస్తున్నామన్నారు. మిషనరీ కూడా త్వరలోనే వస్తుందన్నారు. సామాజిక ఆస్పత్రి వైద్యుడు సురేష్ కుమార్ సేవలు అభినందనీయమన్నారు. ఏజెన్సీలో పనిచేస్తూ ఆస్పత్రి నిర్వాహణ బాగుందన్నారు. రాష్ట్రంలోని ఐటీడీఏ ద్వారా మంజూరు అయిన ఎకనామికల్ సపోర్ట్ స్కీం ద్వారా ఇప్పటికే ఎంపిక కాబడిన వారికి రుణాలు ఇచ్చేందుకు పాతబకాయిల కింద రూ. 140 కోట్లు మంజూరు చేశామని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ. 100ల కోట్లు నిధులు ఇచ్చి గిరిజనులకు ట్రైకార్‌ద్వారా కార్పొరేషన్ రుణాలు ఇవ్వనున్నట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అకాశమే హద్దుగా దశాబ్ది ఉత్సవాలను జరుపుకునేందుకు జిల్లా యంత్రాంగం, ప్రజలు సిద్ధమై ఉండాలని, జూన్ 2 నుంచి 21 రోజుల పాటు గొప్పగా జరుపుకునేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. 75 సంవత్సరాల పాలనలో సాధించుకోలేని అభివృద్ధిని 9 ఏళ్ల పాలనలో చేసుకున్నామని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం వచ్చిందన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి కంకణబద్ధులై ఉన్నామన్నారు. మేడారం జాతరలో ఇప్పటి వరకు రూ.450 కోట్ల వరకు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాబోయే 2024 జాతరలో కోట్లాది మంది భక్తులు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకొని సుఖంగా తిరిగి వెళ్లేలా పక్కా ప్లాన్ చేస్తున్నామన్నారు. అందు కోసమే మేడారం పూజారులు పది నెలల ముందుగానే జాతర తేదీలను ప్రకటించారన్నారు. ఎన్ని రకాల వసతులు కల్పించాలనేది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, డీఆర్‌ఓ రమాదేవి, జడ్పీ సిఈఓ ప్రసూన రాణీ, డీఎంహెచ్‌ఓ అప్పయ్య, జడ్పీ కోఆప్షన్ వలియాబీ, కన్నాయిగూడెం జెడ్పీటీసీ నామ కరం చంద్ గాంధీ, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, స్థానిక సర్పంచ ఈసం రామ్మూర్తి, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, పార్టీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాలను మంత్రి ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

కన్నాయిగూడెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం భవనాన్ని, ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ములుగు శాసన సభ్యురాలు ధనసరి అనసూయ సీతక్క, ట్రై కార్ చైర్మెన్ రాంచెంద్రు నాయక్, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ వాల్య నాయక్, ఐటీడీఏ పీవో అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతితో కలసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతగా పూర్తి చేసుకున్న నేపథ్యంలో మంత్రి కేక్ కట్ చేసి, జిల్లా ప్రజాప్రతినిధులను, జిల్లా యంత్రాంగం ను, వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, డిఆర్ఓ కే రమాదేవి, జడ్పీ సిఈఓ ప్రసూన రాణీ, డిఅండ్హెచ్ఓ డాక్టర్ అప్పయ్య జడ్పీ కో ఆప్షన్ మెంబర్ వలియ బీ, జడ్పిటిసి నామ కరం చంద్ గాంధీ, ఎంపీపి జనగాం సమ్మక్క, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, మండల ప్రత్యేక అధికారి డిపిఓ వెంకయ్య, తహసిల్దార్ ఇంఛార్జి రామ్ సింగ్ , ఎంపిడిఓ ఫనిచంద్ర, సర్పంచ్ చిదరి మౌనిక, సంబంధింత అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లిలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ములుగు శాసన సభ్యురాలు ధనసరి అనసూయ సీతక్క, ట్రై కార్ చైర్మెన్ రాంచెంద్రు నాయక్, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ వాల్య నాయక్, ఐటీడీఏ పీవో అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠి, జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతిలతో కలసి శుక్రవారం గిరిజన్ ఫీలింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, డిఆర్ఓ కే రమాదేవి, జెడ్పీ సీఈఓ ప్రసూన రాణీ, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ వలియ బీ, జడ్పిటిసి నామకరం చంద్ గాంధీ, ఎంపీపి జనగాం సమక్క, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, మండల ప్రత్యేక అధికారి డిపిఓ వెంకయ్య , తహసిల్దార్ ఇంఛార్జి రామ్‌సింగ్, ఎంపిడిఓ ఫనిచంద్ర, సర్పంచ్ చిదరి మౌనిక, సంబంధింత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ- ములుగు

సీఎం కప్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లాకు చెందిన నలుగురు బాక్సింగ్ క్రీడాకారులు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 22 నుండి 24 వరకు ఏటూరునాగారం జెడ్పీ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలలో వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన జన్ను ప్రవీణ్ 48కేజీల విభాగంలో, చంటి వివేక్ 51కేజీల విభాగంలో, మామిడిపెల్లి సిద్దు 57కేజీల విభాగంలో, బాలికలలో మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కొత్తపేట మాధురి 48కేజీల విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాక్సర్లు రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు రమేష్ తెలిపారు.బాక్సింగ్ క్రీడాకారులు ఈ నెల 28 నుండి 30 వరకు హైదరాబాద్ లోని ఎల్బీ (లాల్ బహదూర్) స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీఎం పోటీలలో పాల్గొంటారని కోచ్ రమేష్ తెలిపారు.క్రీడాకారులను డివైఎస్ఓ పివి రమణచారి, ఎంపీడీఓలు శ్రీనివాస్, శ్రీధర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉమాశంకర్ ప్రసాద్



నవతెలంగాణ-భూపాలపల్లి

2022 బ్యాచ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉమా శంకర్ ప్రసాద్ అసిస్టెంట్ కలెక్టర్‌గా శుక్రవారం విధులలో చేరారు. జిల్లాలో నూతనంగా భాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ కలెక్టర్‌ను అడిషనల్ కలెక్టర్ టిఎస్‌దివాకర, వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు నిర్వహిస్తున్న శాఖలకు సంబంధించి విధుల వివరాల సమాచారంను అసిస్టెంట్ కలెక్టర్‌కు వివరించారు. అసిస్టెంట్ కలెక్టర్‌గా సంవత్సరం ప్రొబేషన్ కాలం ట్రైనింగ్‌లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ సీఈఓ జెడ్పి విజయలక్ష్మి సిపిఓ శామ్యూల్ డిఆర్డీఓ పిడి పురుషోత్తం, డిపిఆర్ఓ, వి శ్రీధర్, డీఏఓ విజయభాస్కర్, డీపీఓ ఆశాలత, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డిప్యూటీ సిఈఓ రఘువరన్, డిఎల్‌పిఓ సుదీర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ఐక్యతతో మెరుగైన వేతన ఒప్పందం

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

అన్ని కార్మిక సంఘాల ఐక్యతతోనే మెరుగైన వేతన ఒప్పందాన్ని సాధించామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కే ఎల్ పి, ఏరియా ఆసుపత్రి, కేటికె- 5 గనులలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో బ్రాంచ్ అధ్యక్షులు తొగరి శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ మీటింగులు నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంద నరసింహారావు హాజరై ప్రసంగించారు. 19 శాతం జీతం పెరుగుదల, 25 శాతం అలవెన్స్‌ల పెరుగుదల తోపాటు అండర్ గ్రౌండ్ అలవెన్స్, స్పెషల్ అలవెన్స్, హెచ్ఆర్ఏ ఫ్రీజింగ్ తో 85శాతం పెరుగుదల వల్ల కార్మికులకు మేలే జరిగిందని అభిప్రాయ వ్యక్తం చేస్తూ హెచ్ ఎంఎస్ లాంటి సంఘం అగ్రిమెంట్ లో సంతకం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తదనంతరం ఇతర కార్మిక సంఘాల ప్రోద్భలంతో సంతకం పెట్టినట్టుగా, కార్మికులకు అన్యాయం జరిగినట్టుగా మాట్లాడటం శోచనీయమని, ఇట్లాంటి ద్వంద వైఖరిని మానుకోవాలన్నారు. కార్మికులకు గతంలో అనేక నష్టాలు చేసిన అగ్రిమెంట్ల మీద సంతకాలు చేసిన యూనియన్ ఈ విధంగా మాట్లాడడాన్ని కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. దిగిపోయిన కార్మికుల పెన్షన్, మెడికల్ స్కీమ్ సవరించుకోవాలని సిఐటియు చేసిన కృషిని మేనేజ్మెంట్ పెన్షన్ ట్రస్ట్ బోర్డులో పెన్షన్స్ గురించి, మెడికల్ ట్రస్ట్ బోర్డులో మెడికల్ గురించి మాట్లాడుకుందామని అగ్రిమెంట్‌లో రాసుకున్న తర్వాతనే సిఐటియు ఒప్పుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల హైపర్ కమిటీ వేతనాల విషయంలో సబ్ కమిటీ లో మాట్లాడి అమలు చేసుకుందామని కోలిండియా మేనేజ్మెంట్ చెప్పిందని, వాటిని సింగరేణిలో అమలు చేయాలని అన్ని యూనియన్లతో పాటు సిఐటియు కూడా పట్టు పట్టిన నేపథ్యంలో సింగరేణి యాజమాన్యానికి కోల్ ఇండియా యజమాన్యం అమలు కోసం లెటర్ రాస్తానని హామీ ఇచ్చిందని అన్నారు. కార్మికులు జీతాలు 10 వేల నుండి 25 వేల వరకు నెలకు పెరుగుతుందని, పెరిగిన జీతాలు జూన్ నెల నుంచి పేమెంట్ చేయటానికి మేనేజ్మెంట్ ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఒకవేళ సాధ్యం కాని పరిస్థితిలో జులై నెల కొత్త జీతం పేమెంట్ చేయటానికి అంగీకరించిందని తెలిపారు. ఏరియర్స్ సంబంధించి ఏ కంపెనీకి ఆ కంపెనీ తో విడిగా మాట్లాడుకుని పేమెంట్‌కి సూచన చేసిందని పేర్కొన్నారు. నాయకులు పోతుగంటి శ్వేత, ఈ. ఉమా, కే.ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి నీలువలు పెంచేందుకే ఇంకుడు గుంతలు : డీఆర్‌డీఓ పీడీ



నవతెలంగాణ-గణపురం

నీటి నిలువలు పెంచేందుకే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని డీఆర్‌డీఓ పిడి పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం కర్కపల్లి గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతల కు ముగ్గులు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం వల్ల గ్రౌండ్ వాటర్ నిలువ పెంచుకోవచ్చు అన్నారు. సామాజిక ఇంకుడు గుంతలు బోరింగులు, నల్లాలు. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఇంకుడు గుంతలు నిర్మించడం వల్ల నీటి నిల్వలు పెంచుకోవచ్చు అన్నారు. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. ఎంపీడీవో అరుంధతి, ఏపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి నవీన్, టెక్నికల్ అసిస్టెంట్ నవ్య, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలో సూరారం, బెగులూరు, కుదురుపల్లి పెద్దంపేట, ఎడపల్లి, మెట్‌పల్లి, కాలేశ్వరం తదితర గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సర్పంచులకు గ్రామ కార్యదర్శులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడారు. జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది, కారోబార్లు బిల్ కలెక్టర్లు డ్రైవర్స్ స్వీపర్లు ఎలక్ట్రిషన్ , వాటర్ మెన్,, తదితరుల సమస్యలు పరిష్కరించాలన్నారు. తమను పర్మినెంట్ చేయాలని,పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను వేతనంగా చెల్లించాలని, జీవో 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, బిల్ కలెక్టర్, కారోబార్లకు రూ.19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 నెలసరి వేతనం ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలని వాటినుండే గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా సిబ్బందిని పెంచి ప్రతినెలా సక్రమంగా జీతాలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు కూడా చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 51నీ సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. వారిని గ్రామపంచాయతీ అసిస్టెంట్లుగా నామకరణం చేయాలని ప్రతి వర్కర్‌కు ప్రమాద బీమా రూ.10లక్షలు, జీవిత బీమా రూ.5 లక్షలు ఇవ్వాలని అన్నారు. సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్‌లు, నగదు రూపకంగా రోజువారి అలవెన్స్ ఇవ్వాలని అన్నారు. వయస్సు మీరిన కార్మికులకు వారి కుటుంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగం ఇస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు చెల్లించాలని అన్నారు. పిఎఫ్, ఈ ఎస్ఐ ,ప్రమాద బీమా కల్పించాలని, ఎనిమిది గంటలు పని దినంగా పండుగలకు ఆదివారం సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల వేధింపులు అక్రమ తొలగింపులు కార్మికులకు సంబంధించిన అంశాల్లో ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యాన్ని అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్స్, యూనియన్ నాయకులు రాజమౌళి జి రాజబాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కామారం(పిటి) యువకుల ఎంపిక

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం(పిటి) గ్రామానికి చెందిన చందా విజయ్, సందీప్, కొర్నెబెల్లి వంశీ, అజయ్, ప్రదీప్, దిలీప్, భాను, గొంది శేఖర్, మహిపతి అరవింద్, కాక నిఖిల్, నితిన్ అనే పదకొండు మంది యువకులు ఎంపికైనట్లు బిర్సా ముండా ఎంప్లాయిస్ సభ్యులు మహిపతి సంతోష్ కుమార్, రేగ కిరణ్ కుమార్ లు తెలిపారు. వీరికి శుక్రవారం షటస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిర్సా ముండా యూత్ నాయకులు సంతోష్ కుమార్, రేగ కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ క్రీడల వలన ఆరోగ్యంతో పాటు జాతీయభావం పెంపొందుతుందని తెలిపారు. కామారంలో చాలామంది యువకులకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిర్సా ముండా సభ్యులు దనసరి సతీష్ కుమార్, చందా ప్రవీణ్ కుమార్, కొర్నెబెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బెల్లి లలిత వర్ధంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రముఖ ఉద్యమ పాటల గాయని,తెలంగాణ కళాసమితి వ్యవస్థాపకురాలు, తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత 24వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మండల కేంద్రములో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్,పీక కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లి లలిత నిరుపేద కుటుంబంలో పుట్టిన ముద్దుల అడవి బిడ్డని కొనియాడారు. జీవన పోరాటంలో సామాన్య కార్మికురాలుగా పనిచేస్తూనే తన చుట్టూ ఉన్న సమాజాన్నీ చదివి ఆటపాటలతో ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ గాన కోకిలగా పేరుపొందిన గొప్ప గాయనిన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్,రవితేజ,సమ్మయ్య పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాది హామీలో భాగంగా గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపిడిఓ నరసింహమూర్తి, ఉపాది ఏపీఓ గిరి హరీష్‌తో కలిసి మల్లారం గ్రామంలో కూలీలు చేస్తున్న పని ప్రదేశాలను పర్యవేక్షణ నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీలు ముఖ్యంగా షిప్ గ్రేడింగ్, చెరువు పూడికతీత, ఖండింత కందకాలు, అడవుల్లో బంటాలు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమత్ సరోవర్‌లో భాగంగా కొత్తగా నిర్మాణం చేపట్టిన నీటి కుంటను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కూలీల హాజరును తనిఖీ నిర్వహించారు.మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు జోరుగా కొనసాగుతున్నాయని, మొత్తం కూలీలు 2,982 మంది పనులకు వెల్లుతున్నారని చెప్పారు. కూలీలకు రోజు ప్రభుత్వం అందించే రూ.272 కూలి రావాలంటే ప్రతి కూలి కొలతలు ప్రకారం పని చేయాలని అన్నారు. అనంతరం నర్సరీ, మల్టీ లేయర్ రెవెన్యూ ప్లాంటేషన్ సందర్శించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నదని మొక్కలకు ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం నీటిని పట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



చుంచుపల్లి ఇసుక క్వారీలకు ఏకగ్రీవ తీర్మానం

3, 4, 5 ఇసుక క్వారీల నిర్వాహణ బాధ్యతలు చెంచులక్ష్మీ, నర్సింహస్వామి గిరిజన ఇసుక క్వారీల సొసైటీలకు అప్పగింత

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన 3,4,5 ఇసుక క్వారీల నిర్వాహనకు శుక్రవారం గ్రామంపంచాయతీ కార్యాలయంలో ఏటూరునాగారం ఐటీడీఏ జిల్లా పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రబాకర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ పి.శ్రీనివాస్, గ్రామప్రత్యేక అధికారి పాడి వాసు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తిలు సమావేశం నిర్వహించారు. గ్రామంలోని 444 మంది గిరిజన వోటర్లకు గాను వన్ బై థర్డ్ 148 ఓటర్లు హాజరు కావాల్సి ఉండగా 250 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గ్రామంలోని 3, 4, 5 ఇసుక క్వారీల నిర్వాహణకు గాను ప్రభుత్వ అనుమతి పొందిన నర్సింహస్వామి గిరిజన ఇసుక క్వారీ సొసైటీకి 5వ క్వారీ, చెంచులక్ష్మీ ఎస్టీ ఇసుక క్వారీ సొసైటీకి 3, 4 క్వారీలను అప్పగిస్తూ 250 మంది ఓటర్లు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ అంగీకారం తెలపడంతో అధికారులు ఆయా సొసైటీలను ఏకగ్రీవంగా నిర్వాహణా భాద్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తి, మాజీ సర్పంచ్ కొమరం అబ్బయ్య, నర్సింహారావు, ఆదినారాయణ, నాగేశ్వరరావు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

మధన్న గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బీఆర్ఎస్ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు గీతాబాయి

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ చమంథని నియోజక వర్గం ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ ఆదేశాను సారం గురువారం రాత్రి మహాదేవ పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కార్యాలయంలో పార్టీ మహాదేవ పూర్ పట్టణ ప్రజా ప్రతినిదులు నాయకులు, కార్యకర్తలు, ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సంద ర్భగా బీఆర్ఎస్ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు గీతాబాయి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరని గడపలేదని, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సాయం అందని వ్యక్తులు లేరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పుట్ట మధన్న గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నియోజకవర్గంలోని తూర్పు మండలాల్లో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ సహకారంతోనే ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రజా ప్రతినిదులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పుట్ట మధు అన్న గెలుపే ధ్యేయంగా వారానికి ఒక్క వాడలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు. మహాదేవ పూర్ పట్టణ అధ్యక్షుడు కురాతోట రాకేష్, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య గ్రామ సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, డివిజన్ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లీ మహేష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ వెంకటస్వామి, మండల సోషల్ మీడియా ఇంఛార్జి రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ కాలనీలో డ్రై డే ఫ్రైడే

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం, మంగళవారం నిర్వహించే డ్రై డేలో భాగంగా యస్ సి కాలనీలో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించారు. ఇంటి పరిసర ప్రాంతంలో నీటిని నిల్వలు లేకుండా చూడాలని, నిలవాలి నిల్వ వున్న నీటిని తొలగించాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. రోజు వారీ వాడే నీటి నిల్వ లు డ్రమ్ములు, కుండల పై మూతలు అమర్చుకోవాలని, కొబ్బరిబోండాలు, టైర్‌లు, వాడని కుండలు, డబ్బాలు, తొలగించాలని అన్నారు. లేదంటే దోమలు వృద్ధి చెంది మలేరియా డెంగీ, పైలేరియా, మెదడు వాపు తదితర వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణి చేశారు. హెల్త్ ఎక్స్‌టెన్షన్‌మ ఆఫీసర్ స్వామి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య ఏఎన్ఎంలు హేమలత, వెంకటమ్మ ఆశ వర్కర్స్ రుద్ర, మాధవి, శైలజ పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రెండు జతల యూనిఫాం లను ఉపాధ్యాయులకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారుల బందం అందజేశారు .జూన్12 నుంచి పాఠశాలల పుణం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమానిచెపటారు.ఇందులో బాగంగా తాడ్వాయి మండలంలోని విద్యార్థులకు రెండు జతుల దుస్తులను జిల్లా శాఖ అధికారులు శుక్రవారం టైలర్ల వద్ద నుంచి పాఠశాల ఉపాధ్యాయులకు రెండు జతల దుస్తులను అందజేశారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని విద్యాశాఖ అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వ్యాపాయతో పాటు జిల్లా విద్యార్థుల విద్యాశాఖ అధికారుల బందంలో బద్దం సుదర్శన్ రెడ్డి వర్షం రాజు సాంబయ్య మండల విద్యాశాఖ అధికారి యాప సాంబయ్య ప్రధానోపాధ్యాయులు నారాయణరావు లక్ష్మయ్య కళ్యాణ్ భాస్కర్ శివరాం మంజుల సాంబశివరావు రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌యూజే నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా రాజన్న



నవతెలంగాణ-వరంగల్

నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సభ్యులుగా వరంగల్ ఆంధ్ర జ్యోతి దినపత్రికలోజర్నలిస్ట్‌గా పనిచేస్తున్న చెందిన పోతరవేని రాజన్న నియామకమయ్యారు. ఇటీవల ఒడిస్సా రాష్ట్రంలోని జజ్బూర్ నగరంలో నిర్వహించిన ఎన్‌యూజే (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసున్నట్లు యూనియన్ నేషనల్ సెక్రెటరి జనరల్ సురేష్ శర్మ పేర్కొన్నారు. యూనియన్ జాతీయ అధ్యక్షులు అశోక్‌మాలిక్, ప్రాంతీయ ప్రతినిధి నాగేశ్వర్‌రావు, ఇతర అఫీస్ బేరర్స్ ఆమోదం మేరకు రాజన్నను జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు శుక్రవారం శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన యూనియన్ జాతీయ ఉపా ధ్యక్షులు నారగోని పురుషోత్తంగౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆర్యవైశ్య మిత్రబృందం ఆధ్వర్యంలో శుక్రవారంవరంగల్ నగరంలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య మిత్ర బృం దం వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున బాటసారుల దాహార్తి తీర్చేందుకు, ఎండల నుండి వారికి ఉపశమనం కలిగే విధంగా మజ్జిగపంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్వర్గీయ పుల్లూరి స్వర్ణలత జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈరోజు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం నాయకులు పాల మురళీధర్, శ్రీరామ్ రవీందర్, ఎర్ర ప్రకాశం, శ్రీరామ్ శ్రీనివాస్, సురేష్, జయప్రకాష్, అంజలి, శ్వేత, సిరి, శాలిని, సుచిత్ర, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు
వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-వరంగల్

చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టడం జరిగిందని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బల్దియాపరిధి 23 డివిజన్ పరిధి కొత్తవాడ తోట మైదాన్ మాజీ కార్పోరేటర్ ఎలుగం లీలావతి సత్య నారాయణ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల రూ.5 లక్షల బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై చేనేత కార్మికులకు బాండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు సంక్షేమానికి అనేక పథకాలు చేపట్టడం జరిగినదని చేతివృత్తి అయిన నేత పనిని సరిపడా కల్పిస్తామని రాబోయే రోజులలో సబ్సిడీ కూడా నెలనెలా ఖాతాలో నేరుగా పడే విధంగా చూస్తానన్నారు. యెలుగం లీలావతి సత్యనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ కుల వత్తులను గౌరవిస్తూ ముం దుకు తీసుకువెళ్తున్నారని నేత కార్మికులు కూడా చేతినిండా పని కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, చేనేత సహకా రాల సంఘాల సమైక్య అధ్యక్షుడు పంతగాని శ్రీనివాస్, కొలిపక మధునయ్య, చిన్న భద్రయ్య కుమారస్వామి,సాంబయ్య,సుధాకర్, డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ రవిరాజ్, కిరణ్, సంపత్, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తల్లీ కూతుర్ల అదృశ్యం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన నానబోయిన కిరణ్‌కుమార్ భార్యపావని (రజిని) ఏడాదిన్నర కూతురు తీసుకొని ఈనెల 24న నల్లబెల్లి బస్టాండుకు చేరుకొని అక్కడనుండి ములుగు పట్టణంలోని ఆసుపత్రికి వైద్యపరీక్షల నిమిత్తం వెళ్తానని ఇంట్లో చెప్పి నేటి వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో బాధితుడు బంధువులకు ఫోన్‌ద్వారా తనభార్య, కూతుటరు ఆచూకీ గురించి తెలుసుకోగా ఎవరు తెలియదని చెప్పడంతో భర్త కిరణ్ కుమార్ తన భార్య, కూతురు గత రెండు రోజుల నుండి ఆచూకీ తెలియలేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నగేష్ తెలిపారు.

కొనుగోలు కేంద్రంలో దోపిడీపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక లో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు తాలు తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొంకపాక చెందిన రైతులు శుక్రవారం తహశీల్దార్ కోమి అజ్మీరాకు వినతిపత్రంఅందించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో 42 కిలోల 200 గ్రాములు తూకం నిర్వహించినప్పటికీ అట్టి బస్తాలను మిల్లు వద్దకు పంపించినాక మళ్ళీ తరుగు పేరుతో 2 కిలోలు కట్ చేసి 38 కిలోలకే రైతుకు బిల్లు చేస్తున్నారని వాపోయారు. దీనిపై కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగితే మేము ఏం చేయలేము, మిల్లర్లుచేస్తే మేము ఏమి చేయాలి అంటున్నారని విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత నిర్వాహకులు మిల్లర్లపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కోతుల మధు, ఎం డి.మైనుద్దిన్, రాచూరి రాజు,కోతుల శంకరయ్య, బోయినపల్లి వీరేందర్‌రావు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీకే విత్తనాలు విక్రయించాలి : సీఐ



నవతెలంగాణ-కమలాపూర్

విత్తనాలు ఎమ్మార్పీ రేట్‌కే విక్రయించాలని సిఐ సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ డీలర్లకు అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డితో కలిసి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐమా ట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు, ఫర్టిలైజర్స్, కొనుగోలు రైతులకు, తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. డీలర్లువారి పర్మిషన్లను, తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులకు నకిలీవిత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిఐ సంజీవ్ హెచ్చరించారు. ఫర్టిలైజర్ మరియు సీడ్స్ సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో, అప్లోడ్ చేసి ప్రభుత్వానికి చేరేలా చూడాలని సూచించారు. రైతుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఫర్టిలైజర్, సీడ్స్ ని అందేలా తగు జాగ్రత్తలు పాటించి రైతులకు అందేలా చూడాలని అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో ఎంజేపీపీ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు శుక్రవారం వెలువడిన పాలిసెట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచారు. పాలిసెట్ ఫలితాలలో డి, అఖిరానందన్ 71 ర్యాంక్ సాధిం చగా, పి,యశ్వంత్ 236 ర్యాంక్, కె, అభిలాష్ 615 ర్యాంక్, యం.యశ్వంత్ 1071 ర్యాంక్ సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ మోతె రాజ్ కుమార్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

కొత్తగూడెంలో లక్ష మందితో సీపీఐ ప్రజాగర్జన
సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి



నవతెలంగాణ-మట్టెవాడ

కొత్తగూడెంలో లక్ష మం దితో సీపీఐ ప్రజాగర్జన పేరిట బహి రంగ సభను నిర్వహిస్తున్న ట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. శివనగర్ తమ్మర భవన్‌లో ప్రజా గర్జన బహిరంగ సభవాల్ పోస్టర్ ఆవిష్కరించడం సీపీఐ నాయకులతో కలిసి శుక్రవారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే ఎన్ని కల్లో సీపీఐ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీకి సిద్దపడుతామని ఆయన స్పష్టం చేశారు. తెలం గాణలోని అన్ని అసెంబ్లీ నియోజకర్గాల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్ర మాలు జోరుగా కొనసాగుతున్నాయని వివరించారు. ఆ కార్యక్రమాలు ముగింపు సందర్భంగా లక్షమందితో జూన్ 2న భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంగా ప్రజాగర్జన బహిరంగ సభను ఏర్పాటు చేసి నట్లు ఆయన వెల్లడించారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయడంలో సీపీఐ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాసూ మియా జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, సంఘీ ఏలేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు ల్యాదెల్ల శరత్, జిల్లా నాయకులు జన్ను రవి, ఎండి అక్బర్, చందు, ఎండీ.యాకుబ్, రాజేందర్, కలకోట్ల యాకూబ్, రత్న రమేష్, నరేష్, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు
జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

తాగునీటి సరఫరాలో సమస్యలను అధిగమించి ప్రతీరోజు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు.శుక్రవారం ఆయన బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో దేశాయి పేట్ ఫిల్టర్‌బెడ్, శివనగర్ వాటర్‌ట్యాంక్‌లను పర్యటించి వరంగల్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన దేశాయిపేట్ ఫిల్టర్‌బెడ్‌లో తాగునీటి సామర్థ్యం,రోజు శుద్ధికరణ జరుగుతున్న నీరు, రోజు నీటి సరఫరా ఎంత జరుగుతోందో, ఎన్ని ఈ ఎల్ ఎస్ ఆర్ ల ద్వారా నీరందించే ప్రాంత్రాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈఎల్ఎల్ఆర్‌లకు నీటిని వదిలే నమోదు రిజిస్టర్‌ను కమిషనర్ పరిశీలించి నిర్దిష్ట షెడ్యూల్‌ను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ ఫిల్టర్ బెడ్ల పరిధిలో 33 ఓహెచ్ ఎస్ఆర్‌లు ఉన్నాయని, అందులో 25 ఓహెచ్ఎస్ఆర్ లకు ఫ్లోమీటర్లు ఉన్నాయని, వెంటనే మిగిలిన వాటికీ ఫ్లో మీటర్లు అమర్చి అన్ని ట్యాంక్‌లకు సమాంతరంగా నీరందేలా అధికారులు లైన్‌మెన్‌లపై నిత్యం పర్యవేక్షించాలన్నారు.

శివనగర్ వాటర్‌ట్యాంక్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ నీటిసరఫరా నమోదు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. పుప్పాలగుట్టలో నిర్మిస్తున్న ఓ హెచ్ ఎస్ఆర్‌ను పరిశీలించి నిర్దిష్టగడువులోగా పూర్తి కావాలని అన్నారు. పుప్పాల గుట్ట, మెట్ల బావి, తెలంగాణ కాలనీల్లోని చివరి ఇంటికి నల్లాల ద్వారా అందుతున్న నీటిపై నేరుగా నగర ప్రజలను అడిగి తెలుసుకున్న కమిషనర్ రెండు రోజులకొకసారి నీరు అందుతున్నదని ప్రజలు కమిషనర్ కు తెలుపగా త్వరలో ప్రతి రోజు అందిస్తామన్నారు. బల్దియా కార్యాలయంలో టైల్‌ఎండ్ ప్రజలకు నిరందుతున్నదో తెలుసుకో నుటకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ నుండి ఫోన్ కాల్స్ వస్తున్నాయని ప్రజలు తెలుపగా కమీషనర్ సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మెట్లబావిను పరిశీలించి దీన్ని సుందరికరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. హన్మకొండచౌరస్తా నుండి పద్మాక్షి గుండం మీదుగా హంటర్‌రోడ్ వరకు నిర్మించిన స్మార్ట్‌రోడ్‌ను పరిశీలించి ఇంకను మిగిలిఉన్న ప్యాచ్‌వర్క్‌లను తక్షణమే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

అంతకు ముందు కమిషనర్ పద్మాక్షి దేవాలయం, హంటర్‌రోడ్ నేచర్‌క్యూర్ హాస్పిటల్ ప్రాంతాల్లో టీఎస్ బీపాస్ భవన నిర్మాణానికి మంజురు నిమిత్తం స్థలాలను పరిశీలించారు. టీఎస్ బిపాస్ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ ఆన్లైన్‌లో మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతి లేకుండా అనధికారికంగా నిర్మాణాలు చేస్తే కొత్త పురపాలక చట్టం ప్రకారంకఠినంగా వ్యవహరిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు కూల్చడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

కమిషనర్ వెంట బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ప్రత్యేక కన్సల్టెంట్స్ రవి కుమార్, సిపి వెంకన్న, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్, స్మార్ట్ సిటీ పిఎంఈ ఆనంద్ వోలెటి,ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, మిషన్ పబ్లి హెల్త్ ఈఈ రాజ్‌కుమార్, డీఈ లు రవికుమార్, నరందర్ తదితరులు ఉన్నారు.

అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరు : ఎంసీపీఐయూ



నవతెలంగాణ-హన్మకొండ

ఎన్ని నిర్బంధాలు చేసినా,అక్రమంగా కేసులు పెట్టినా భూపోరాటాన్ని ఆపలేరని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం న్యూ శాయంపేట ఏరియాలో భూపోరాట కన్వీనర్ చందా యాకమ్మ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో న్యూ శాంపేట్ శివారు ఇందిరమ్మ కాలనీ ప్రభుత్వ భూమి 299 సర్వే నెంబర్‌లో గత నాలుగునెలల క్రితం గుడిసెలు వేసుకోవడం జరిగిందని గుడిసెలు వేసుకున్నప్పటి నుండి ఈ ప్రాంతంలోని భూకబ్జాదారులైన ఆర్షం అశోక్, బొల్లం విటల్‌తదితరులు నిత్యం బెదిరింపులకు పాల్పడుతూ విద్యుత్, నీళ్లఎలాంటి సౌకర్యాలు లేకుండా చేస్తున్నారని అంతేకాకుండా అక్కడ ఉన్నటువంటి ఇందిరమ్మ కాలనీవాసులతో చేతులు కలిపి ఎంసీపిఐయు మహిళ కార్యకర్తలపై కర్రలతో దాడి చేసి గుడిసెలను తగులపెట్టారని వెంటనే కాజీపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. మా కార్యకర్తలపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోకుండా ఆర్ఐతో మాపై కేసులుపెట్టించడం, అధికారులు ఇందిరమ్మ కాలనీ వాసులతో కుమ్మక్కై మాపై కుట్రలుపన్ని కేసులు పెట్టారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భూ పోరాటాలు ఆపేదిలేదన్నారు. ఈ సమావేశంలో గాయిరాంమోహన్, సొల్లేటి కళ్యాణి,అలుగునూర్ అశ్విని, సదానందం, ఖాజపాషా, ఓంకార్, రాధిక మణిమాల, సురేందర్, రాణి, కవిత, వైష్ణవి, లావణ్య, కోమల, మహిబుబ్,రమ,కుమార్, సరళ పాల్గొన్నారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు రుణాలు : ఐబీజీఎం శ్రీనివాస్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు తక్కువ వడ్డీతో, నామినల్ ప్రాసెసింగ్ చార్జీలతో తమబ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలను వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ బ్యాంకు కరీంనగర్ జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి అధ్యక్షతన వ్యాపారస్తులతో మెగా క్రెడిట్ క్యాంప్‌ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ బ్యాంక్ కరీంనగర్ జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 50శాతం సబ్సిడీ యూనిట్ కాస్ట్ రూ.12 లక్షల నుండి రూ.కోటివరకు ఉంటుందని ఈపథకానికి అన్నిసామాజిక వర్గాల వారు అర్హులేనన్నారు. పీఎంఈజీపీ క్రింద రూ.50 లక్షలు ఉత్పత్తి, సేవ రంగానికి రూ.25 లక్షల వరకు గ్రామీణప్రాంత పరిశ్రమలకు, 35 శాతం సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు పరిశ్రమల స్థాపించి మరో నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందేవివిధ రకమైన స్కీములను వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ స్థాపనకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని కోరారు. అనంతరం బ్యాంకు అధికారులను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఎపిసి కరీంనగర్ చీఫ్ మేనేజర్ రమేష్ చంద్ర, చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్, హరినాథ్, రాజేశ్వర్‌రావు, సంపత్, సత్యనారాయణ, యుగంధర్, వీరారావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి : రైతుసంఘం



నవతెలంగాణ-నర్సంపేట

రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయాలని రైతుసంఘం రాష్ట్రకమిటీసభ్యులు కొరబోయిన కుమారస్వామి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని రామవరంలో రైతుల రుణాలను మాఫీచేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వ ర్యంలో సీఎం కేసీఆర్‌కు రైతులు పోస్టుకార్డులను పంపించారు. ఈసంద ర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 2018లో ఎన్నికల్లో కేసీఆర్‌హామీ ఇచ్చి నాలుగేళ్లు గడిచినా ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదన్నారు.బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఇచ్చిన హామీపై నమ్మకంతో ఎదురు చూడగా నిరాశే ఎదురైందన్నారు. బ్యాంకుల్లో అప్పుకు వడ్డీలు పెరిగిపోతూ కొత్త రుణాలు దక్కక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలకు పంటలు కోల్పోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

లేకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలనాయకులు జినుకల చంద్రమౌళి, రైతులు మోతె కరుణాకర్‌రెడ్డి, బైరి రంగారెడ్డి, భూసాని లక్ష్మీనారాయణ, పోసాల రాజు, కొత్తూరు మొగిళి, భూసాని నర్సయ్య, జింకలరాములు, మొగిళి, బైరి సాంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-హనుమకొండ

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధ సంస్థ సీఐటీయూ డిమాండ్ చేసింది. శుక్రవారం సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘం వరంగల్ ఎన్పీడీసీఎల్ కమిటీ ఆధ్వర్యంలో కంపెనీ అధికారులకి సమస్యలతో కూడిన మెమొరాండాన్ని రాష్ట్ర అధ్యక్షులు కె.ఈ శ్వర్‌రావు కంపెనీ అధ్యక్ష కార్యద ర్శులు, కంపెనీ నాయకులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వరరావు మాట్లాడుతూ తక్షణం ఆర్టిజన్ల సమస్యలు ఎన్పీడీసీఎల్ యాజమాన్యం పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలకు కార్యాచరణ రూపొందించి ఆందోళన నిర్వహించటం జరుగుతుందన్నారు ముఖ్యంగా ఎన్పీడీసీఎల్ లో ఖాళీ పోస్టులను ఆర్టిజన్లతో భర్తీచేయాలని ఆర్టిజన్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని, పీసురేటు కార్మికులకు కనీస వేతనాన్ని ,అమ్మెన్ కార్మికులకు స్కిల్ వేతనాన్ని, ఎన్పీడీసీఎల్‌లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కరించాలని వాటిలో ఆగిపోయిన ప్రమోషన్లు ఇవ్వాలని, జేఎల్ఎం 2011 బ్యాచ్ ఏరియార్సు ఇవ్వాలని తదితర 26 డిమాండ్లను పొందుపరచడం జరిగిందని ఇవిగాక ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని త్వరలో వాటిపై కూడా తమ యూనియన్ పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ సమస్యలపై కార్మికులందరూ ఒక తాటిమీదికి రావలసిన అవసరం ఉందని అందరిలో చైతన్యం తెచ్చి వీరందరినీ తో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు అవసరమైతే ఐక్యపోరాటాలకు కూడా సిద్ధం అవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ గౌరవ అధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలవాలస్వామి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటరాజు, కంపెనీ అధ్యక్షులు జి.ఆంజనేయులు, కంపెనీ ప్రధాన కార్యదర్శి ఎం.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు జి.శివకృష్ణ, కొలగని రమేష్, జాయింట్ సెక్రెటరీ బి.సుదర్శన్, వర్మ ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ,కే.శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, సిహెచ్.వెంకటేష్, పదిలం శ్రీనివాసరావు. రాఘవేంద్రరావు, శేఖర్, తిరుపతి, గోవర్ధన్ పాల్గొన్నారు.

నిరుపేద పిల్లలకు' మెపా' ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నర్సంపేట

తండ్రిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లల చదువుల కోసం 'మెపా' ఆర్థిక సహాయాన్ని అందజేసింది. మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన మెండు శోభన్ అనే వ్యక్తి అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉండి నిరాధారణకు గురైయ్యారు. శుక్రవారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) బృంద ప్రతినిధులు సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ ఇద్దరి పిల్లల చదువుల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించామని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా డివిజన్ అధ్యక్షులు గోనెల బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కుమారస్వామి, కీసరి సాంబరాజు, సోనబోయిన రవిచంద్ర, పెండ్యాల కృష్ణ, దండు శ్రీనివాస్, మల్లయ్య, నూనె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ వన్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతాం
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ గ్రంథాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ పేర్కొన్నారు. హనుమకొండలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించి గ్రంథాలయ సంస్థలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి, కొత్తగా నిర్మించబోతున్న బిల్డింగ్, కొత్తగా టాయిలెట్స్ నిర్మాణం అంశాల గురించి చర్చించుకోవడం గ్రంథాలయంలో విద్యార్థులకు కావాలసిన బుక్స్‌తీసుకురావడం గ్రంథాలయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండేవిధంగా కొత్తఆలోచన విధానాలను సభ్యుల సమక్షంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి పద్మజ, కమిటీ సభ్యులు సముద్రాల మధు, డీఈవో డాక్టర్ ఎం.అబ్దుల్‌హై, డిఎల్‌పిఓ ఇ.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు అందజేత



నవతెలంగాణ-మట్టెవాడ

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్దీకరించిన ఉత్తర్వులను వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ, జిల్లా టీఎన్జీఓఎస్ నాయకుల చేతుల మీదుగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ రెగ్యులర్ అయిన ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి జిల్లాను ఉన్నతస్థానంలో నిలుపాలని కోరారు. వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, టీఎన్జీవో కేంద్రసంఘం కృషితో ఉద్యోగులక్రమబద్దీకరణ జరిగిందని అలాగే రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా అన్ని విధాల టీఎన్జీవో సంఘం అండగా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గోపాలరావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి గాజ వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కార్యాలయ ఉద్యోగులు చంద్రకళ, రాధిక, త్రివేణి, క్రమబద్ధీకరించబడిన ఉద్యోగులు శంకేష్ రాజేష్, గొడిశాల భాస్కర్‌గౌడ్, రంజిత్, రాధాకృష్ణ, వేణు, రత్నాకర్, సత్యనారాయణ, మార్కెటింగ్ వెంకన్న, మురళీ, శివ,భరత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ రెజ్లర్లకు న్యాయం జరగాలి
ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రపంచస్థాయి పోటీలలో రాణిస్తూ పతకాలను సాధిస్తూ భారతదేశం కీర్తి పతాకాన్ని ప్రపంచ స్థాయిలో ఎగురవేస్తున్న మహిళ మల్లయుద్ధ క్రీడాకారిణిలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మహిళ రెజ్లర్లకు చేపట్టిన నిరసనకు సంఘీభావంగా గురువారం రోజున ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, వరంగల్ డివిజన్, ఉమెన్ వర్కింగ్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రజా స్వామ్యాన్ని , ప్రజలను కాపాడవలసిన ప్రజా ప్రతినిధి అయిన పార్లమెంట్ సభ్యులు బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్స్ పై లైంగిక వేదింపు లతో దాడికి పాల్పడడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయమని వర్కింగ్ ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ కామ్రేడ్ సిహెచ్.మాధవి అన్నారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఎంపీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షురాలు కామ్రేడ్ బి కళ్యాణి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో ముందుకు పోతున్న కేంద్ర ప్రభుత్వం దేశంలోని మహిళా క్రీడాకారిణులు తమకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఢిల్లీ నడిబొడ్డులో జంతర్ మంతర్‌లో గత కొద్ది కాలంగా తమ గోడును, తమకు జరిగిన అన్యాయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. లైంగిక వేధింపులను ఎదుర్కొన్న భారత మహిళా రెజ్లర్లకు సంఘీభావంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని, బహాటంగా రెజ్లర్లు చేపట్టిన నిరసనను పరిగణలోకి తీసుకోకపోవడం ఎంపీని శిక్షించకపోవడం మహిళా రేసులర్ల ఆక్రందన, నిరసనలు అరణ్య రోదనగానే మిగిలిపోవడం భారత స్త్రీ సమాజానికి తల వంపు తెచ్చే విధంగా ఉందన్నారు. వారికి తగినన్యాయం జరిగేంతవరకు అందరూ సమిష్టిగా పోరాటాలు నిర్వహించాలని, తక్షణమే కేంద్రప్రభుత్వం స్పందించేలా దేశంలోని మీడియా సంస్థలు, విద్యార్థి మహిళాలోకం, విద్యావేత్తలు, మేధావి వర్గం స్పందించాలని ఐసిఈయు వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మర్రి ప్రభాకర్ కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో కోశాధికారి రేష్మ, కన్వీనర్ కామ్రేడ్ ఆర్ వి ఏ ఎల్ శారద, డివో అధ్యక్షురాలు సంధ్య, అమ్మాజీ, కవిత రవిరాజ్, లీలా కుమారి మరియు ఇతర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

బీటీ పత్తి విత్తనాల ధరలు తగ్గించాలి : సీపీఎం



నవతెలంగాణ-ఐనవోలు

పెరిగిన బీటీ పత్తి విత్తనాల ధరలను తగ్గించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఐనవోలు మండల కమిటీ శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు, కంపెనీలు. ఈ ఏడాది బిటిపత్తి విత్తనాలు ధరలు ఒక ప్యాకెట్‌కు 43 రూపాయలుపెంచి రైతులపై భారాలు మోపింది. గత సంవత్సరం రూ.810లు ఉన్న ధర ఈ సంవత్సరం రూ.43 రూపాయలు పెంచి రూ.853లు చేసిందని పెరిగిన ధరల వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో పత్తి దాదాపు 5 లక్షల ఎకరాలు పత్తి సాగు చేస్తున్నారు. పెరిగిన ధరల వల్ల రైతుల పైన 4.12 కోట్ల నుండి 4.30 కోట్ల వరకు అధిక భారం పడుతుందన్నారు. నకిలీ విత్తనాలు రాకుండా జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించాలని లింగయ్య డిమాండ్ చేశారు.

ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాల ఢీ
అక్కడికక్కడే ఇద్దరు యువకుల మృతి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

అతివేగంతో ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు యువకులు మతి చెందారు. భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యపూర్ గ్రామశివారు రోడ్డుపై శుక్రవారం సాయంత్రం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాణిక్య పూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి నిరంజన్ (24) తమ గ్రామం నుండి హుజరాబాద్ వైపు బైక్ పై వెళుతున్నాడు అదేదారి నుండి ఎదురుగా మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గట్టు గోపి(27) హుజరాబాద్ నుండి తన స్వగ్రామం గట్ల నర్సింగాపూర్ వైపు వెళుతున్నాడు. ఇరువురు బైకులు మాణిక్య పూర్ గ్రామ శివారు రోడ్డుపై ఎదురెదురుగా బలంగా ఢీకొట్టాయి.

ఈ ఘటనలో ఇరువురు యువకులకు తీవ్రంగా గాయాలై అక్కడికక్కడే మతి చెందారు. విషయం తెలుసుకున్న వంగరపోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి : ఇందిర



నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుండి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జి ఇందిర అన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట గ్రామంలో దుర్గామాత ఉత్సవాలలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద సదానందంగౌడ్, మండల అధికార ప్రతినిధి భీమరాజ్ ఆహ్వానం మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌గన్పూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్వర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షులు శివ, లింగల గన్పూర్ సర్పంచ్ విజయమనోహర్, ప్రచార కార్యదర్శి కౌడ ఆంజనేయులు, మండల నాయకులు నీలం మోహన్, మండల యూత్ అధ్యక్షులు సంపత్, ఎన్ఎస్‌యూఐ అధికార ప్రతినిధి క్రాంతి, యూత్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి సెక్షన్ ఆఫీసర్ సస్పెండ్


ప్రతీ పనికి... ఆసెక్షన్ అధికారి రూటే సప'రేటు'...

నవతెలంగాణ-కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని అటవీశాఖలో అవినీతికి పాల్పడ్డ సెక్షన్ అధికారి మక్బుల్‌ను సస్పెండ్ చేసినట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి పనికి.. ఆ సెక్షన్ అధికారి రూటే సపరేటు అనే కథనం **'నవతెలంగాణ'**లో రావడంతో స్పందించిన ఉన్నతాధికారులు 15 రోజులుగా అన్ని కోణాల్లో పూర్తి సమాచారాన్ని తెలుసుకొని విచారించి ఎట్టకేలకు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు.

'నవతెలంగాణ'
వార్తా కథనానికి స్పందన

అంగడి వేలం వాయిదా




నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సంవత్సరం నిర్వహించే అంగడి వేలం శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ అంగడి వేలం యందు పశువుల రహదారి సింగిల్ టెండర్ ఉన్నందున వేలాన్ని రద్దు చేశామని, మేకలు,గొర్రెలు ఆరు సీల్ టెండర్లు వచ్చినందున అప్సెట్ ప్రైస్ రీచ్ కానందున దీనిని కూడా వాయిదా వేయడం జరిగిందన్నారు. తదుపరి అంగడి జిల్లా కలెక్టర్ అనుమతితో ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గూగులోత్ శంకర్, కొలుపుల శంకర్, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జలీల్, నాయకులు దొంగరి శంకర్, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ వేముల కట్టా స్వామి, రాజయ్య, వెంకట్రాం నరసయ్య, సిబ్బంది, టెండర్ కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-గూడూరు

1970లో సీఐటీయూ ఏర్పడిన నాటి నుండి ఐక్యత పోరాటం నినాదంతో కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు చేపట్టిందని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో పాటు మతోన్మాద విధానాలను అవలంభిస్తున్నదని ఈవిధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో రోజురోజుకుబీజేపీ పట్ల వ్యతిరేకత పెరగటం వల్ల రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో అవలంభిస్తున్న కార్పొరేట్ విధానాలు మతోన్మాద చర్యల ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మే 30, 31 తేదీల్లో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహిస్తామని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల కార్మికుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా పురుషోత్తం ఎన్నిక



సీఐటీయూ నూతన మండల కమిటీని 11 మందికి అవకాశం కల్పించారు. మండల కన్వీనర్‌గా నానబాల పురుషోత్తంను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ అనుబంధ బిల్డింగ్, అంగన్వాడీ, ఐకేపీ వీవోఏ యూనియన్ నాయకులు శ్రీశైలం, అంకుష్, తిరుపతమ్మ, విమల, శ్రీలత, కళ్యాణ్, శారద, పద్మ, నర్సయ్య పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి...

40 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని తక్షణమే విఓఏ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలో సమ్మేసే పెడుతున్న వీవోఏల శిబిరాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్య ధోరణి విడనాడి యూనియన్ ప్రతినిధులను చర్చలకు పిలవాలని సమ్మె డిమాండ్లను నెరవేర్చాలని లేనియెడల ఈనెల 29న హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నాన్నబాల పురుషోత్తం, కోశాధికారి మల్ల పోయిన శ్రీలత, వెంకటలక్ష్మి, వసంత, మౌనిక,రజిత,సబిత,కుమారస్వామి, రాములు,శారద, భారతి, సుజాత పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ అయిన కారోబార్‌బిల్ కలెక్టర్, స్వీపర్స్, ఎలక్ట్రిషన్, వాటర్ మాన్, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన పోరాటాలలో భాగంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్-ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బయ్యారం, జగ్గుతండా గ్రామపంచాయతీలో సర్పంచ్, కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఆదిశేషులు, చంద్రమౌళి, ఐలయ్య, ముత్తమ్మ, భారతమ్మ, వెంకన్న, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కౌండిన్య సంఘం 16 వార్షికోత్సవం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం, కేసముద్రం మండలం 16వ వార్షిక సర్వసభ్య సమావేశం అమీనాపురంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి చీకటి వెంకట్రాం నరసయ్య గౌడ్, కోశాధికారి అశోక్ గౌడ్, కార్యదర్శి నివేదిక కోశాధికారి నివేధిక ప్రవేశపెట్టడం జరిగింది.నివేదికలపై చర్చ సందర్భంగా అధ్యక్షులు చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం 16 సంవత్సరాల క్రితం ప్రారంభించుకోవడం జరిగిందని,16 సంవత్సరాల కాలంలో సంఘం గౌడ కులస్తుల ప్రయోజనాల కోసం పాటుపడిందని,గౌడ కులస్తులందరూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఈ క్రమంలో జనాభాలో అధిక శాతం ఉన్నటువంటి మనం రాజ్యాధికారంలో కూడా మన వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారులు చింతనూరి వెంకన్న గౌడ్, రడం వెంకన్న గౌడ్ చీకటి వేలాద్రి గౌడ్, మోడెం రవీందర్ గౌడ్, పుల్లూరు దూడయ్య గౌడ్ కార్యవర్గ సభ్యులు బొగ్గుల నాగయ్య, సామకూరి నరసయ్య, మద్దేల బిక్షపతి, గొర్రె వెంకన్న, తండా వెంకన్న, పెదగాని రవి 150 మంది సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సమస్యల పరిష్కారం



నవతెలంగాణ-లింగాలగణపురం

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేది కాంగ్రెస్ పార్టీఅని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి శివారు ప్రాంతం బికే తండాలోని పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం రాబోయే రోజులలో పరిష్కరిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేసి తరలించాలి

రైతు సంఘం నాయకుల డిమాండ్



నవతెలంగాణ-మహబూబాబాద్

దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కాంటాలు వేసిన ధాన్యం బస్తాలు వెంటనే తరలించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీరోలు మండల కేంద్రంలోని ఐకేపీ పీఏసీఎస్ సెంటర్లను తెలంగాణ రైతు సంఘం నాయకులు, రాష్ట్ర కమిటి సభ్యులు నల్లపు సుధాకర్, మహబూబాబాద్ జిల్లా నాయకులు మలేడి కోటయ్య సందర్శించి మాట్లాడారు. రైతులు సుమారు నెల పదిహేను రోజులు కావస్తున్నా కానీ కొనుగోలు చేయడం లేదని కాంటాలు వేయడం లేదని కాంటాలు వేసిన ధాన్యం తరలించడం లేదని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మిల్లర్లు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు అష్ట కష్టాలు పడి అప్పులు చేసి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆందోళన గురవుతున్నారన్నారు. ఒకటి, రెండు రోజుల్లో సెంటర్ల నుండి తరలించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. చిన్నవెంకయ్య, తగరం తిరుపతయ్య,మల్లు మోహన్‌రెడ్డి, లాకావత్ కిషన్, ఇస్లావత్ వీరన్న, కిషన్, బానోతు రమేష్, జిల్లెల్ల వెంకన్న మరికొందరు సెంటర్‌లో పోసి గేదెలు, కోతుల భయానికి ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి, అప్పుల బాధలను తట్టుకోలేక 1750 రూపాయలకు అమ్ముకుంటుంన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి సారి కాంటా పెట్టిన రైతులు రామసాని ఉపేందర్, రామసాని నాగరాజు, రామసాని కిష్టయ్య, వంగాల వెంకన్న కు చెందిన ధాన్యాన్ని 15 రోజులక్రితం ఐకేపీ సీరోలు సెంటర్ నుండి ఒక్కలారి లోడు పెద్దవంగర రైస్ మిల్లుకు పంపిచగా 12క్వింటాళ్ళ ధాన్యం అదనంగా పంపితేనే లోడు దిగుమతి చేసుకుంటామని రైస్ మిల్లర్ నాలుగు రోజులు సతాయించడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారి, తహసీల్దారులకు రైతన్నలు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. మొలకెత్తినా, తడిసినా పండిన ప్రతిగింజను కొంటామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఈకార్యక్రమంలో శామల బిక్షారెడ్డి, మోహన్‌రెడ్డి, తగరం చిన్నవెంకయ్య, దారావత్ వీరన్న, బానోతు వీరన్న,తేజావత్ గోపా, లాకావత్ రవి, బానోతు లక్ష్మణ్, తగరం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మిలో మొదటి ప్రాధాన్యత మహిళలకే

నియోజక వర్గంలో 1.37లక్షల ఎకరాలకు సాగునీరు - సమిష్టి కృషి ఫలితమే చిల్పూర్ ఆత్మీయ సమ్మేళనం - ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గృహలక్ష్మీ పథకంలో మొదటి ప్రాధాన్యత మహిళలకేనని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, నియోజక వర్గ కో-ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డితో కలిసి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. పలు పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానిస్తూ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గ ప్రజలని తన జీవిత కాలం ఋణపడి ఉంటానని, కేసీఆర్ ఏ పథకం చేయినా రాజకీయాలకతీతంగా ప్రాధాన్యం కల్పిస్తున్న మనసున్న మారాజు కేసీఆర్ అన్నారు. 1100వందల దళిత బంధు యూనిట్లు జనాభా ప్రాతిపదికన, ఆరునూరైనా దళిత కుటుంబాలకు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఎక్కడా కూడా అప్పు తీసుకునే అవకాశం రాష్ట్రానికి ఉన్నా, అడ్డుకుంటూ,రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా బీజేపీ నిలిచిందన్నారు. ప్రతీ దళిత కుటుంబాన్ని తాను చనిపోయేలోపే లక్షాధికారిని చేస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఏ సమయంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీని ప్రజల్ని ఆదరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో తన వెన్నంటే ఉండి, గొప్పగా పనిచేస్తూ, అనుభవం కలిగిన పార్టీ శ్రేణులకు సముచిత స్థానం కల్పించే బాధ్యత తనదేనన్నారు. రవాణా రంగంలో నియోజక వర్గాలల్లోకెల్లా ముందున్నదని, లక్షా 37వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కేసీఆర్‌కు దగ్గరట... అంటే ఒక్కడే ఎమ్మెల్యే రాజయ్యగా అందరూ చెప్పుకుంటున్నారని, తనవల్లే ఈ ప్రాంతం మరో కోనసీమగా మారిందని అన్నారు. కేసీఆర్ పుణ్యమాని, ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా ద్వారా గోదావరి నీళ్ళను మన ఇంటి ముంగిట్లకు అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశమంతా రావాలంటే ప్రధాని కేసీఆర్ కావాలని ఆకాంక్షించారు.ఎప్పుడూ ఎన్నికలువచ్చినా సబ్బండ వర్గాల ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపు నిచ్చారు. మండల ఆత్మీయ సమ్మేళనం జరిగిందంటే అందరి సమిష్టి ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో-ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, క్లస్టర్ ఇంచార్జీలు ఆకుల కుమార్, మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ రెడ్డి, వేల్పుల గట్టేష్, ఎంపిటిసి జీడి ఝాన్సీ రాణి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేష్, ఏఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, డైరెక్టర్లు రాజన్ బాబు, హరీష్, సరిత, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవానికి విరాళం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలో నిర్మల మాత చర్చ్ 50వసంతాల గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర శుక్రవారం 50 వేల రూపాయల విరాళం చర్చి ఫాదర్ థామస్ కిరణ్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని మతాలకు సముచిత ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోత్స్న, ఉపాధ్యక్షురాలు ప్రశాంతి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి రాజ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత్, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి సన్మానం



నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

వీఆర్ఏలతోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శుల సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీఆర్ఏలు, పంచాయతీ కార్యదర్శులు వేరువేరుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు, పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివద్ధితో పాటు పల్లె ప్రగతి పనులను అమలు చేయడంలో పంచాయతీ కార్యదర్శి. పంచాయతీ కార్యదర్శుల కషి ఫలితంగానే తెలంగాణ పంచాయతీరాజ్ శాఖకు కేంద్ర ప్రభుత్వం అనేక అవార్డులను అందజేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పని బాధ్యత కూడా పెరిగిందని ఆయన తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలు నిరాహార దీక్షలు చేశామని స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సీఎం కేసీఆర్ తో పాటు మంత్రి ఎర్రబెల్లికి వీఆర్ఏలు, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సత్కరించి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మహేందర్, ప్రవీణ్, సుభాష్, యుగంధర్, మహేష్, రమ్య, శ్రీకాంత్, చంద్రశేఖర్, శిరీష, బేబీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి : మంగళంపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

దుర్గామాత ఆశీస్సులతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో దుర్గామాత గుడి నిర్మాణానికి శుక్రవారం గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సిడిఎఫ్ నిధుల నుంచి 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంత్రి ఆదేశాల మేరకు గుడి నిర్మాణంకు గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో నీటి బిందెలు, డబ్బు చప్పులతో వెళ్లి పూజలు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దుర్గామాతను వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ సేగ్యం సురేఖ సురేందర్, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమరయ్య, ఉప సర్పంచ్ పసులది వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజలింగం, రైతు కమిటీ అధ్యక్షుడు రామలింగం, నాయకులు సమ్మిరెడ్డి, సతీష్, అశోక్, జంపెయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

28న మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జనగామ

ఈనెల 28న ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు కల్నన్ డాక్టర్ బిక్షపతి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ రక్షణలో సేవలందించి రిటైర్డ్ అయినా మాజీ సైనిక ఉద్యోగులు ఈఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, జెడ్పి చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమునతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సైనిక ఉద్యోగులందరూ పాల్గొంటారని తెలిపారు. దేశసేవ కోసం సుమారు 35 ఏళ్లపాటు సైన్యంలో పనిచేసి పదవీ విరమణ పొందామని, తమసేవలు ప్రజల కోసం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పదవీ విరమణ పొందిన సైనికుల కోసం తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుకోరారు. అలాగే ప్రతి జిల్లాకు ఒక మాజీ సైనికుల కమ్యూనిటీ హాల్, ఒక సైనిక వెల్ఫేర్ ఉండాలని, స్థానికత గురించి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రాలలో డిఫెన్స్ కాలనీల కోసం జిల్లా కేంద్రాలలో భూమిని కేటాయించాలని కోరారు. తాము ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధమేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు చిర్ర రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దరిపెల్లి అరవిందచార్యులు సంఘ ఉపాధ్యక్షుడు సయ్యద్ యూసుప్, రాష్ట్ర సైనిక్ బోర్డు మెంబర్ దండ్యాల కరుణాకర్ రెడ్డి, వనమాల సోమయ్య, పల్లా జయపాల్ రెడ్డి, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పచ్చి రొట్టె విత్తనాలు వేసి భూసారం పెంచాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం రైతు వేదిక యందు, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న అధ్యక్షతన, ప్రభుత్వం సరఫరా చేసిన, సబ్సిడీ మీద వానాకాలం 2023-24 సీజన్‌గాను పచ్చిరొట్ట ఎరువులైన జీలుగా, జనుము, పల్లి, పెసర విత్తనాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఓలం చంద్ర మోహన్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కేసముద్రం చైర్ పర్సన్, నీలం సుహాసిని దుర్గేష్, కేసముద్రం జెడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి హాజరయ్యారు. మండల పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షులు ఓలం చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం 65 శాతం సబ్సిడీ మీద ఆగ్రో రైతు సేవ కేంద్రాల ద్వారా జీలుగా, జనుము, పల్లి, పెసర వంటి పచ్చిరొట్ట ఎరువులను వాడి రసాయన ఎరువులు తగ్గించి భూసారాన్ని పెంచి మంచి పంట దిగుబడును పొందాలని, అదేవిధంగా పెట్టుబడును తగ్గించి లాభసాటి వ్యవసాయం చేయాలని వారు కోరారు. మండల వ్యవసాయ అధికారి వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం ఇనుగుర్తి మండలాల్లో మూడు ఆగ్రో రైతు సేవ కేంద్రాల ద్వారా పచ్చిరొట్ట ఎరువులను సబ్సిడీ మీద పంపిణీ చేస్తున్నట్లు, కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు ఇప్పటి వరకు జీనుగ విత్తనాలు 899 క్వింటాలు, జనుము 40 క్వింటాలు, పల్లి, పెసర 10 క్వింటాల విత్తనం అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కూన భద్రాద్రి, వ్యవసాయ విస్తరణ అధికారులు, డి.రాజేందర్, టి.మురళి, రైతుబంధు కోఆర్డినేటర్, బద్రునాయక్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జనగామ

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా నూతన కమిటి, కార్యనిర్వాహక వర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా సహకార శాఖాధికారి కిరణ్ కుమార్ ప్రకటన విడుదల చేశారు. 349 మంది సభ్యులు గల జనగామ సొసైటీ ప్రెసిడెంట్‌గా జిల్లా కలెక్టర్ వ్యవహరించారు. కాగా ఈ రోజు జరిగిన ఎన్నికలలో ఛైర్మెన్‌గా ప్రముఖ వైద్యుడు, ఐఎంఏ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా స్థానిక వాణిజ్య ప్రముఖులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకుడు ఫజ్జూరి గోపయ్య, కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్టు సంఘసేవకుడు కన్న పరశురాములు, కోశాధికారిగా ఉపాధ్యాయ సంఘ నాయకుడు కుర్రేముల యాదగిరి, రాష్ట్ర మేనేజింగ్ కమిటి సభ్యునిగా విశ్రాంత ఉపాధ్యాయుడు మహమ్మద్‌గౌస్ మోహియుద్దీన్, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా బానాసి రజినీ, అల్లాడి ప్రభాకర్ రావు, పిట్ట సత్యం, సి.ఉపేందర్‌రెడ్డి, గాదె క్యాథరిన్, పేర్వారం ప్రభాకర్, ఎల్.లక్ష్మీ నారాయణ నాయక్, చంద్రగిరి రాజమౌళి, క్రిష్ణ జీవన్ బజాజ్ ఎన్నికయ్యారు. విజేతలను అభినందిస్తూ ఎన్నికల అధికారి ధృవీకరణ పత్రాలు అందజేశారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.



వీవోఏల నిరసన కార్యక్రమంలో అన్నదానం

నవతెలంగాణ-బయ్యారం

గత 40 రోజులుగా వీవోఏలు తమకు గౌరవ వేతనం కాకుండా పనికి తగిన వేతనం ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండు టెండను లెక్క చేయకుండా తమ నిరసన కార్యక్రమంను కొనసాగిస్తున్నారు. శుక్రవారం వీవోఏల నిరసన కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన రిటైర్ ఏఆర్ ఎస్ఐ సంకు సత్తిరెడ్డి-లక్ష్మి దంపతులు తమ వంతు ఆర్థిక సహాయం అందించి, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పని చేస్తున్న వీవోఏలు ఎన్నో సంవత్సరాలుగా స్త్రీ ఆర్థిక స్వాలంభన కోసం పని చేస్తూ, ఎంతో మంది మహిళలకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారని, వారికి తగిన నెల వారి జీతం ఇచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సుమారుగా 17 వేల మంది, మహబూబాబాద్ జిల్లా లో 676 మంది పని చేస్తున్నారని, వారి డిమాండ్లను సత్వరమే పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏలు ఆకుల వసంత, కొండ్రెడ్డి మంజుల, ఎష్‌కె. ఆరీఫా, సుజాత, పద్మ, స్వాతీ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఈ నెల 28వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన వేదికలో చాకలి ఎస్సీ సాధన సమితి 6వ వార్షికోత్సవ బహిరంగ సభను రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు పసునాది విజయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి, ఇతర రజక సామాజిక వేత్తలు, మేధావులు, విద్యావేత్తలు, సంఘం నాయకులు హజరవుతారని రాష్ట్ర రజక కుల బంధువులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

అజ్మీర్ దర్గా ఖ్వాజా బాబాను దర్శించుకున్న ఖాసీం



నవతెలంగాణ-గూడూరు

రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ జిల్లాలో గల పవిత్ర పుణ్యక్షేత్రంఅజ్మీర్ దర్గా ఖ్వాజా బాబాను జడ్పి కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకుని చందన్ సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, భానోత్ శంకర్ నాయక్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టాలని, గూడూరు మండల ప్రజలందరూ సుఖ,సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో చల్లగా చూడాలని ఖ్వాజా బాబాని కోరుకున్నారు.కాసిం వెంట ఊట్ల సర్పంచ్ సపావాట్ రాజు, టీచర్ రవి పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం శివారు సబ్బికుంట తండాకు చెందిన భారాస నాయకులు బాధవత్ గోరియా కుమారుని వివాహానికి వివాహానికి, గూడూరు మండలం అయోధ్యపురం గ్రామసర్పంచ్ గుగులోత్ తులసిరాం కూతురు పుష్పాలంకరణ ఒడినింపుట వేడుకకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ హాజరై ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, సత్యనారాయణ రావు, లక్ష్మణ్ రావు, నీలం దుర్గేష్, నజీర్ అహ్మద్, కముటాం శ్రీను, వేణుగోపాల్ రెడ్డి, కటార్ సింగ్, వీరు నాయక్, రహీం, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.



ఐచ్చన్నపేట : ముత్తినేని పద్మ రవీందర్ దంపతుల ద్వితీయ కుమార్తె అనూష-శ్రవణ్‌ల వివాహ మహోత్సవానికి హాజరైనపెరిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యవర్గ కార్యదర్శి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట రాష్ట్ర నాయకులు మాడిషెట్టి కృష్ణమూర్తి, ముత్తినేని ఉపేందర్, సందెటల వెంకటేష్, జిల్లా నాయకులు ముత్తినేని చిన్న రాములు జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో నియంత పోకడలు పెరిగాయి



నవతెలంగాణ-కొత్తగూడ

ఆరుగాలం శ్రమించిన రైతన్నలను నిలువు దోపిడి చేస్తున్న అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని బీజేపీ పాలసీ, రీసర్చ్ రాష్ట్ర ఇంచార్జి భూక్య రాజు నాయక్ అన్నారు. శుక్రవారం కొత్తగుడ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వాసం మునీందర్ అధ్యక్షతన పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మహాజన్ సంపర్క్‌లో భాగంగా మే 30 నుంచి జూన్ 30 వరకు మండల స్థాయిలో శక్తి కేంద్రం, బూత్ స్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బంగారు తెలంగాణ పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ నియంతత్వ పోకడలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. కుటుంబపాలనతో ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పాలన కొనసాగుతోందని రాష్ట్రంలోనూ కాషాయ జెండా ఎగరవేస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, కేసీఆర్ మాయమాటలకు ప్రజలు మోసపోకుండా చైతన్యవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి మురళీ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ రవి, సీనియర్ నాయకులు పెనుక రామయ్య, మాలోత్ రావొజీ, బూత్ అధ్యక్షులు గంగపురం బిక్షపతి, మోకాళ్ళ విష్ణు, రాంనరసయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల నిరసన



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ఐకేపీ వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపి వీవోఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 40వ రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మెలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో వీవోఏలు ముగ్గులు వేసి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ సంస్థ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో పని చేస్తున్న వీవోఏలకు ఆరోగ్య భీమా సౌకర్యం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, అర్హులైన వీవోఏలను సీసీలుగా నియమించాలని, పొదుపు సంఘాల సభ్యులందరికి అభయహస్తం నగదు తిరిగి ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పావలా వడ్డీని పొదుపు సంఘాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా కన్వీనర్ చింతా మౌనిక, వివోఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ఉమ, ఎం.వినోద, అనిత, అరుణ, కల్పన, చంద్రకళ, వీరలక్ష్మి జి.లక్ష్మి, శారద, రజిని, సరిత, సునీత, మాలతి, సురేష్, మనోహర్, మంగ్యా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శనివారం 27 మే 2023

బస్తీ బడి పిల్లలకు వేసవి శిక్షణ శిబిరం



నవతెలంగాణ- హన్మకొండ

బాలసముద్రం లో బస్తీ వాసుల కుటుంబాల నిరుపేద పిల్లలకు 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు నిర్వహించటానికి దాతలు ముందుకు వచ్చారని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఉచితంగా డ్రాయింగ్ పరికరాలు, క్రాఫ్ట్ పరికరాలు, ఉదయము అల్పాహారము సమకూర్చి ఈ కార్యక్రమాన్ని ఒక వినూత్నమైన పద్ధతిలో సజనాత్మకతను పెంపొందించడానికి సమ్మర్ క్యాంపు నిర్వహించడం ఏర్పాట్లు చేశారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షకులుగా డ్రాయింగ్ మాస్టరు వరంగల్ ఆర్ట్ సొసైటీ నుండి డ్రాయింగ్ మాస్టర్ సుధాకర్, క్రాఫ్ట్ మాస్టర్ జ్యోతి వ్యవహరిస్తున్నారు.

యూనియన్ నేత బుచ్చయ్యగౌడ్‌కు సన్మానం



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఐఎన్టీయూసీ 324 రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎన్నికైన మచ్చిక బుచ్చయ్యగౌడ్ కు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్ర నూతన కమిటీని ట్రాన్స్-కో ఉద్యోగులు మచ్చిక బుచ్చయ్యగౌడ్, రాష్ట్రజనరల్ ఇ.శ్రీధర్, ఎన్నికల అధికారి గోపాలకృష్ణను గజమాలతో సన్మానించారు. అనంతరం మచ్చిక బుచ్చయ్యగౌడ్ మాట్లాడుతూ ట్రాన్- కో ఉద్యోగుల సంక్షేమ కోసం నిరంతరం పాటు పడుతానన్నారు. ట్రాన్స్-కో ఉద్యోగులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

జోరుగా మట్టి దందా - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-ఖానాపురం

ప్రభుత్వం మట్టి రవాణాపై కఠిన నిబంధనలు విధించినా మట్టి మాఫియా మాత్రం విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా మండలంలో మట్టి దండ నడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు కోకొల్లుగా వినిపిస్తున్నాయి. అక్రమార్కులు రెచ్చిపోతూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. మండల కేంద్రంలోని అశోక్ నగర్ లోని దుసముద్రం చెరువులో జెసిబి సహాయంతో మట్టిని ఇష్టానుసారంగా తోడేస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. మండలం దాటి నర్సంపేట పట్టణానికి కూడా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మట్టి అక్రమ తరలింపుపై అధికారులకు ప్రజలు పలుమార్లు ఆరోపణలు చేసిన పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. సంబంధిత అధికారుల ముందే ఈతంగమంతా జరుగుతున్న కన్నెత్తి చూసిన నాథుడు లేడు అంటూ ప్రజలు ఆగ్రహిస్తున్నారు. కొందరు అధికారుల అండదండలతోనే ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారని మండల ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత కొంత కాలంగా మట్టి దందా జోరుగా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ఇష్టారితగా తవ్వకాలు చేపడుతున్న అధికారులు పట్టనట్లు వ్యవహరించడం పై విమర్శలకు తావిస్తుంది. నిబంధనల ప్రకారం మట్టి అనుమతి పొందాలంటే మైనింగ్ శాఖ ద్వారా చాలాన్ చెల్లించి అనుమతి తీసుకోవాలి. దీని ద్వారా ప్రభుత్వానికి ఆదాయంతో పాటు నిబంధనలు అమలు అయ్యే అవకాశం ఉంటుంది. కానీ అక్రమంగా మట్టి తరలిస్తే అధికారులకు కొంత ముట్ట జెప్పి ఇష్టారీతిగా తలరిస్తున్నారని మండలంలోని ప్రజల నుండి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చెరువు నుండి మట్టి ని తొలగించడంతో గుంతలుగా ఏర్పడి ప్రమాదాలు ఎదురయ్యే అవకాశాలు ఉండకపోలేదు. అధికారులు అందుబాటులో లేని సమయాన్ని అదనగా చూసుకొని రాత్రి వేళలో ఏదేచ్ఛగా మొరం దందా నడుపుతున్నారని సమాచారం. రాత్రి వేళలో ట్రాక్టర్ల సహాయంతో మోరాన్ని తరలించడంతో రహదారుల పక్కన ఉన్న నివాస ప్రజలకు ట్రాక్టర్ల శబ్దానికి నిద్రలేఖ ఇబ్బందులకు గురవుతున్నట్ల తెలుపుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మొరం దందా ని అరికట్టి ప్రకతిని కాపాడాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం చెరువు కట్ట నుంచి 30 ఫీట్ల దూరం వరకు ఎలాంటి తవ్వకాలు చేయవద్దు. 30 ఫీట్ల తర్వాత చెరువులో ఉన్న పూడిక మట్టిని ఏటవాలుగా 3, 4 ఫీట్ల లోతుకు మించకుండా ఒకే స్థాయిలో తీసుకుంటూ పోవాలి. ఇష్టం వచ్చినట్లుగా ఒకే దగ్గర లోతు తవ్వకూడదు. చెరువుల్లో ఒండ్రు తప్ప మట్టి, మొరం అసలే తవ్వకూడదు. ఒకవేళ మట్టి, మొరం తవ్వితే చెరువు గతి మారుతుందని, చెరువుల్లోని నీరు భూమిలోకి ఇంకిపోయి ఎండిపోతాయని ఇరిగేషన్ ఇంజినీర్లు హెచ్చరిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం : డిఈ రమేష్

ఇట్టి విషయమై నీటిపారుదల శాఖ డిఈ ని వివరణ కోరగా అధికారులు అందుబాటులో లేని సమయంలో రాత్రి వేళలో మొరం దందా నడుపుతున్నారు. పగలు మట్టిని రవాణా చేసేటప్పుడు ఫోటోలు తీశాము. మొరం దందా చేసే వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

మైనర్లకు మద్యం అమ్మకాలు - ఇష్టారాజ్యంగా పర్మిట్ రూములు

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్
ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని పర్వతగిరి, అన్నారంషరీఫ్, చింత నెక్కొండ, ఏనుగల్లు గ్రామాల్లో ఉన్న ఆరు మద్యం షాపులు యజమానులు తమ లాభార్జనే ధ్యేయంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు . ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మైనర్లని చూడకుండా చిన్న పిల్లలకే మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ పోలీస్‌శాఖ వారు ఏమాత్రం పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏనుగల్లులోని లక్ష్మీ నసింహ వైన్స్‌లో శుక్రవారం మైనర్లకు మద్యం అమ్మకాలు నిర్వహించారు. మైనర్లకు మద్యం అమ్మడంపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేపడుతూ విచ్చల విడిగా బెల్టు



షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు.

మండలంలో ప్రతీ గ్రామంలో సుమారు 10 నుండి 15 పైగా బెల్టు షాపులు ఉన్నాయి. ఈ బెల్టు షాపుల నిర్వాహకులతో యజమానులు కుమ్మక్కై జీరో సరుకుతో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరుగా జరుపుతున్నారు. అంతేకాక మద్యం షాపుల ముందు మందుబాబులు ఇష్టారాజ్యంగా వాహనాలు నిలపడంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతూ యాక్సిడెంట్ల కు గురైన సందర్భాలు సైతం మండలంలో ఎన్నో జరిగాయి.



షాపుపక్కనే కొద్ది స్థలంలోనే పర్మిట్ రూము ఉండాల్సి ఉండగా వారి ఇష్టారాజ్యంగా పర్మిట్ రూములు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆయా గ్రామాల స్థానికులు విచార వ్యక్తం చేస్తున్నారు. మద్యంషాపుల యజమానులు ఇంతా దోపిడీ చేసిన సంబంధిత అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్‌శాఖల అధికారులు సంబంధిత షాప్ యజమానులపై తగుచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని విధిగా అమలు చేయాలి : డీఎంహెచ్‌వో



నవతెలంగాణా-మట్టెవాడ

పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని విధిగా తప్పకుండా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అడ్వైజరి కమిటీకి సూచించారు. గర్భస్త పూర్వ పిండలింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైసరీ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్. బి. సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పరీక్షల కోసం ఆసుపత్రిలకు వచ్చినపుడు అన్ని ఆరోగ్య పరమైన జాగ్రత్తలతో పాటుగా అమ్మాయిలను, అబ్బాయిలను ఎటు వంటి వివక్ష చూపకుండా సమానంగా ఆదరించాలని అన్నారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టం గురించి ఆరోగ్యసిబ్బంది ద్వారా గర్భిణీలకు అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు. పోలీసు శాఖా, వైద్య ఆరోగ్య శాఖా కలసి నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్ పై చర్చించడం జరిగిందని ఇక ముందు కూడా అన్నిశాఖల సమన్వయంతో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అప్పటికే ఆడ సంతానం కలిగి ఉండి తిరిగి గర్భం వచ్చిన వారి పైన ప్రత్యేక శ్రద్ధ చూపుతూ స్వచ్ఛంద సంస్థలు, ఐసిడిఎస్, ఐకెపి, మెప్మా వారితో కలసి గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమంతో పాటు స్కానింగ్ సెంటర్‌లపై నిఘా పెంచుతామన్నారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్ లోని ఓపి విభాగంలో సీసీటీవీ లు అమర్చుకొని ఆ యొక్క ఫుటేజ్ ని అధికారులకు అవసరమైనప్పుడు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు.

ప్రతి డాక్టర్ పిఎన్‌డిటి చట్టం, ఎంటిపి చట్టం నిబంధనలు కచ్చితంగా పాటించాలని, పిఎన్‌డిటికి ఏ డాక్టర్‌కైతే అనుమతిని ఇవ్వడం జరుగుతుందో వారే స్కానింగ్ నిర్వహించాలన్నారు. అలాగే ఎంటిపి చట్టం కింద అనుమతి పొందిన ఆసుపత్రులు ఖచ్చితంగా నియమాలకు అనుగుణంగా అనుమతించిన పరిస్థితుల్లో మాత్రమే అబార్షన్లు నిర్వహించాలని పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. స్వంత వైద్యం, అర్హతలేని వైద్యుల దగ్గరకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండలో నిపుణులను సంప్రదించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100కితెలియచేయాలన్నారు. ఈ సమావేశంలోడిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఎండి.యాకూబ్‌పాషా, గైనకాలజిస్ట్ లు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ ఏ.నిరంజనిదేవి, లీగల్ అడ్వైజర్ రేవతి దేవి, సర్వోదయ ప్రతినిధి ఎస్.కవిరాజ్, ఎఫ్ఎంఎం సంస్థ నుండి కరుణ, ఇ.శ్రీకాంత్, జిల్లా మాస్‌మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, ఎస్ఓ ప్రసన్న కుమార్, కె.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర సాధనలో, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న టీఎన్‌జీఓస్ యూనియన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు వారి వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ టిఎన్జీవోస్ భవన్‌లో జరిగినసమావేశంలో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగుల ఇండ్లస్థలాల కొరకు కడిపికొండలో టీఎన్‌జీఓస్ హౌసింగ్ సొసైటీకి 366/2 సర్వే నంబర్‌లో కేటాయించిన 32ఎకరాల ప్రభుత్వ భూమి ఉద్యోగులకు దక్కకుండా చేయుట కొరకు ఆ భూమితో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులతో కలిసి బీజేపీ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతూ వారి రాజకీయ అవసరాల కొరకు దళితులను రెచ్చగొడుతున్నారన్నారు. మేము ఎవరి భూముల ను లాక్కోవడం లేదు. ప్రభుత్వం మాకు కేటాయించిన భూమిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

మాకు ప్రభుత్వం కేటాయించిన భూమిని రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదన్నారు. మా ఉద్యోగులపై భౌతిక దాడులకు ప్రేరేపించిన రాజకీయ శక్తులకు, అసాంఘిక శక్తులకు, వారిని రెచ్చగొడుతున్న బీజేపీ నాయకులకు హెచ్చరిస్తున్నాం మేము స్థలాన్ని కాపాడుకునేందుకు ఎంత దూరమైనా వెళతామన్నారు.

ఈ కార్యక్రమంలో టీజీఓ సంఘం రాష్ట్ర నాయకులు కిరణ్‌గౌడ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, వరంగల్ జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగురవి, కార్యదర్శి హరికృష్ణ, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర నాయకులు కిరణ్‌గౌడ్, ములుగు జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు జ్ఞానేశ్వర్, కార్యదర్శి పోలు రాజు, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మణరావు, సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బడ్జెట్‌లో దళితుల నిధులు తగ్గింపు : డీహెచ్‌పీఎస్



నవతెలంగాణ-హనుమకొండ

అచ్చే దిన్‌మోదీ హైతో ముమ్ కీన్ హైఅంటూ అధికారానికి వచ్చినతరువాత మోదీపేదల కోసం కాకుండా లేక బడా వ్యాపారస్తుల కోసం పనిచేస్తు కేంద్ర బడ్జెట్‌లో దళితులనిధులు తగ్గింపు చేశారని దళిత హక్కుల పోరాట డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మా రుపాక అనిల్‌కుమార్ ఆరోపించారు. డీహెచ్‌పీఎస్ హనుమకొండ జిల్లా ప్రథమ మహాసభలు శుక్రవారం హనుమకొండ బాల సముద్రం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగాయి. దళిత కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.యేసురత్నం జెండాను ఆవిష్కరించారు . ప్రతినిధుల మహాసభను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రారంభం చేస్తూ మాట్లాడారు ఎన్నికల ముందు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి అధికారానికి రావడానికి బీజేపీ పాలకులు అలవాటుపడ్డారని అదే తరహా తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలు చెప్పి దళితులను యువకులను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. మోదీ రెండు పర్యాయాల పరిపాలనలో దళితుల బతుకులు దిగజార్ పోయాయని బడా వ్యాపారులకు మాత్రమే లబ్ది చేకూరుతున్నదని ప్రజల సంక్షేమ పథకాలకు కత్తెర వేస్తూ ఆశ్రిత వ్యాపారులకు పరమాన్నం వడ్డిస్తున్నారని ఎద్దేవాచేశారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద దళితులకు జనాభా ప్రకారం 16.6శాతం కేటాయించాలి కానీ మోదీహయాంలో9-6.5 శాతం మధ్య ఊగిసలాడిందని బడ్జెట్ కోత వల్ల స్కాలర్‌షిప్ నిధులు తగ్గాయని దీనివల్ల 50 లక్షల మంది దళిత విద్యార్థులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. యూపీఎస్సీ ఉద్యోగ నియామ కాలను మోదీ సర్కారు 40శాతం తగ్గించింది. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌కు ఈగతి పట్టింది. మోదీ ఈ పథకానికి నిధులను క్రమం గా తగ్గించి వేశారు. దళిత వ్యతిరేక బిజెపి రాచక పాలన అంతా ముగించడానికి ప్రజా ఉద్యమాలను ఉదతం చేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్యల ఎలేష్, రెంటాల దేవా, కొట్టెపాక రవి, నిమ్మల మనోహర్, అఖిల,కుమారస్వామి,శనిగారం రాజ్‌కుమార్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

దీక్షకుంట్ల గ్రామానికి చెందిన అనంతగిరి సతీష్ గత నెల రోజుల నుండి కొనుగోలు కేంద్రం వద్ద కాంటాల కోసము ఎదురుచూస్తూ గురువారం తెల్లవారు జామున 5గంటల సమయంలో వచ్చిన అకాలవర్షానికి పిడుగుపాటుకు గురయ్యారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ అంబాల రాంగోపాల్ గౌడ్, మాజీసర్పంచ్ పులి ప్రసాద్‌గౌడ్, అప్పలరావుపేట సర్పంచ్ వడ్డే సురేష్ ,కక్కెర్ల నాగయ్యరాపాక సందీప్, కక్కెర్ల అనిల్ కుమార్‌లు పరామర్శించారు.

డీహెచ్‌పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెక్కొండ

దళిత హక్కుల పోరాట సమితి నెక్కొండ మండల నూతన కమిటీని 21 మంది కౌన్సిలింగ్ సభ్యులతో 13 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని డిహెచ్‌పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఎలేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీ భవిష్యత్తులో అణగారిన కులాలైన దళితులపై జరుగుతున్న సామాజికఆర్థిక దోపిడీపై ప్రశ్నించే ఆయుధంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు అనంతరం నూతన కమిటీని ప్రకటించడం జరిగింది .డిహెచ్‌పిఎస్ నెక్కొండ మండల నూతన కమిటీ దళిత హక్కుల పోరాట సమితి నెక్కొండ మండలకమిటీ అధ్యక్షుడు మైదం యాకయ్య, కార్యదర్శి కనుకుల దేవపాల ఉపాధ్యక్షుడు ముదుసు నర్సింహా స్వామి, కనుకుల సరిత సహాయ కార్యదర్శి మనుబోతుల.ఉప్పలయ్య, బాగతి బిక్షపతి నియమించినట్లు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కీర్తిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు కుక్కల మహేష్ మౌనిక వివాహ వేడుక శుక్రవారం ఇల్లంతకుంటలోని శ్రీ రామ చంద్రస్వామి ఆలయంలో జరిగింది. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట నాయకులు రాయరాకుల మొగిలి, తాటికొండ రవికిరణ్, నరహరిశెట్టి రామకృష్ణ, కొత్తపల్లి శ్రీకాంత్, బాసాని విద్యాసాగర్, నాగరాజు, నవీన్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

మేరీలైఫ్ - మేరాస్వచ్ షహార్ కార్యక్రమం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలో లింగాపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో మేరీలైఫ్ - మేరా స్వచ్ఛ్ షహార్ కార్యక్రమం సర్పంచ్ తప్పేట రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భగా ఐసీడీఎస్ సూపర్వైసర్ రాధ మాట్లాడుతూ నీటినీ పొదుపుగా వాడుకోవాలని వధాగా పోకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నివారణ చేయాలనీ పురుగుమందులు లేకుండా పెరటి తోటల పెంపకం ద్వారా కూరగాయలు,పండ్లు తీసుకోవాలని మరియు చిరుధాన్యాలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉండవచ్చని అన్నారు అంగన్వాడీ సెంటర్ లో గల చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు ఈకార్యక్రమంలో అంగన్వాడీలు ఊర్మిళ, హేమలత ఆయాలు శారద, తేజ,ఆశా వర్కర్ అరుణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని సింగరాజుపల్లి, పసురుగొండలోని ఐకెపి కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ రియాజుద్దీన్, పరకాల రూరల్ సిఐ శ్రీనివాస్‌రావు, ఎస్సై రాజేందర్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో మాట్లాడారు సింగరాజు పల్లెలోని కేంద్రానికి మూడు లారీలు అవసరం ఉండగా వెంటనే వాటిని ఏర్పాటు చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంట వెంటనే ధాన్యాన్ని తరలించాలని తహాశీల్దార్ ఆదేశించారు. పసరుగొండ కొనుగోలు కేంద్రంలో సుమారుగా 6 వేలబస్తాలు నిలువఉండగా వాటిని పరిశీలించారు. సెంటర్ నిర్వాహకులతో మాట్లాడారు. రైతులు తాలులేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఆరబోసిన ధాన్యాన్ని సెంటర్‌కి తీసుకురావాలని తహాశీల్దార్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఝాన్సీ, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, ఏఈఓలు పవన్, శివ లీల నిర్వాహకులు పాల్గొన్నారు.

ధర్మయుద్ధ మహా సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 3న నిర్వహించనున్న ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మహబూబాద్ రోడ్డులోని సర్వే నెంబర్ 121 లోని గ్రౌండ్‌ను జేఏసీ బృందం సందర్శించింది. మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కళ్లెపెల్లి ప్రణయదీప్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహ సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ భవన్ నిర్మాణానికి సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ భూమిని కేటాయించాలన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వెంటనే అధికారులు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. 2010లో అప్పటి కలెక్టర్ వాకటి కరుణ ఈ భూమిని సందర్శించి హద్దులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. ఇదే భూమిని కొందరు కాజేయాలని ప్రయత్నించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ భూమి రక్షణకై జూన్ 3న ఈ స్థలంలోనే మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని రాంనగర్, విద్యానగర్, సర్వాపురం, ద్వారకపేట, వల్లబ్ నగర్, సంజయ్ నగర్, పోచమ్మ గుడి, కమలాపురం, కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాలలోని దళితులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-చెన్నారావుపేట

అధికారులు, మిల్లర్లు, ఎమ్మెల్యేలు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని బీజేపీ మండల ఇన్చార్జి ఘటిక అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు నేరుగా తమసొంత వాహనాల ద్వారా మిల్లులకు రవాణా చేసుకోవాలని రైతులకు నేరుగా చెల్లింపులు తీసుకునే బాధ్యత తీసుకుంటామని చెప్పడం హాస్యస్పదమన్నారు. గత సంవత్సరం రైతులు మక్కల రవాణా చార్జిల రూపాయలు 14 కోట్లు ఏమయ్యాయో లెక్కచెప్పాలని ఎమ్మెల్యేని ప్రశ్నించారు. నెక్కొండ మండలం దీక్షకుంటలో ఒక రైతు అనంతగిరి సతీష్ అతని భార్య పిడుగుపాటుకు గాయపడి చావు బతుకుల మధ్యలో కొట్టుమిట్టాడుతుంటే కనీసం పరామర్శించలేని ఎమ్మెల్యే ఎందుకని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్, బీజేవైఎం అధ్యక్షుడు రాజు, మహేందర్, రాజకుమార్, డి.శ్రీనివాస్, లచ్చునాయక్, బాలు, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అనుబంధంగా జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం మండల పరిధిలో పాపయ్యపేటలో టీజీపీఈఅండ్‌వర్కర్స్ యూనియన్ అనుబంధ జేఏసీ పిలుపు మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్, మండల అధ్యక్షుడు కంచె దూడయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాని కి సర్పంచ్ ఉప్పరి లక్ష్మి పంచాయతీ సిబ్బంది ఆమెకు సమస్యలతో కూడిన లిఖిత పూర్వకమైన నివేదిక సమర్పించారు. అశోక్ మాట్లాడుతూ జూన్ 5న పంచాయతీరాజ్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇస్తామని, జూన్ 25 నుండి సమ్మెకు వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ జూపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నెక్కొండ ఎస్సై షేక్‌జానీపాషా తెలిపారు. శుక్రవారం రహస్య సమాచారం మేరకు సాయిరెడ్డిపల్లి శివారులో పేకాట శిబిరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న కే.శ్రీధర్, కే.అశోక్, ఎస్.సతీష్, డి.అశోక్, ఎల్.రమేష్‌లను పట్టుకున్నట్లు చెప్పారు. పేకాటశిబిరం వద్ద ఐదుగురు వ్యక్తుల నుండి రూ.49,970 నగదు, ఐదు ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్‌లను స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలి అంటూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు కాసు యాకయ్య మాట్లాడుతూ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామపంచాయతీలో పనిచస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ దశలవారీగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వినతి పత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పులి ప్రవంతి, సర్పంచ్ భూసరమ తదితర గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శుక్రవారం తాడెం ఐలయ్య అనారోగ్యంతో మతి చెందగా స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు,అలాగే ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ జనార్ధన్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు నీరటి బుచ్చమ్మ, నాగుల బాబు, చీదురు తిరుపతి, పి ఎ సి యస్ డైరెక్టర్ చీదురు కిష్టయ్య నీరటి వెంకన్న, నీరటి సదానందం, కొప్పు ప్రేమనాద్ తదితరులు పాల్గొన్నారు.

నాన్నగా గర్వపడుతున్నా : కుడా చైర్మన్ సుందర్ రాజ్



నవతెలంగాణ-హనుమకొండ

కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ కూతురు అంజలిరాజ్ అమెరికాకు చెందిన ప్రఖ్యాత స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ నుంచి ఎంఎస్ (మాస్టర్ ఆఫ్ కంప్యూటర్‌సైన్స్) పూర్తిచేసిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఆయన గురువారం రోజున పంచుకున్నారు. ఈ మేరకు అంజలి రాజ్ పట్టా పొందిన అనంతరం అభినందిస్తున్న చిత్రాన్ని షేర్ చేశారు. ఈ సందర్భంగా నాచేతుల్లో పెరిగిన చిన్నారి... నా ఎత్తు ఎదిగి... దేశాలు దాటి... ఉన్నత చదువుల్లో ఉత్తీర్ణత సాధించినందుకు నాన్నగా గర్వపడుతున్నా అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలని, సమాజానికి దేశానికి పేరు తెచ్చేలా కషి చేయాలని సూచించారు.

వృత్తిదారులకు రూ.10 లక్షలు అందించాలి

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని వత్తిదారులకు ఆర్థిక సహాకారం 10 లక్షలకు పెంచాలని రజక వృత్తిదారుల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి డిమాండ్ చేశారు.శుక్రవారం హనుమకొండ మహాత్మ జ్యోతిరావు పూలే 31 డివిజన్ వీరనారి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం లో హనుమకొండ జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వత్తిదారులను ఆర్థికంగా ఆదుకోవడానికి,సహకారం ప్రకటించినందుకు, ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.ఆధునిక సమాజంలో లక్ష రూపాయల పెట్టుబడితో స్వయం, ఉపాధి ఆదునికరణకు సరిపోవని ఆర్థిక సహకారాన్ని రూ.10 లక్షల వరకు పెంచి వృత్తిదారులను ఆదుకోవాలని అన్నారు.

కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ దంపతులు



నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రిజ్వాన్ షేక్‌బాషాని శుక్రవారం 25 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష్‌శ్రీమాన్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిమొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 25వ డివిజన్లో నెలకొన్న సమస్యల పై కమిషనర్ తో చర్చించారు.

కమిషనర్ ని కలిసిన కార్మిక సంఘాల నాయకులు

గ్రేటర్ వరంగల్ హనుమకొండ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ ని కార్మిక సంఘాల నాయకత్వం సీఐటీయు, టిఎంఆర్‌పీఎస్, జాక్, టీఎంఈడబ్ల్యూఏ ఉప్పలయ్య, వేల్పుల ధర్మరాజు, సింగారపు బాబు, రాజారపు భాస్కర్, బరుపట్ల మహేష్, పుల్ల దేవేందర్, పాపయ్య, రమేష్, తదితర కార్మిక సంఘాల ప్రతినిధి టీమ్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పర్యావరణ పరిరక్షణకు చిహ్నమైన పూల మొక్కను బహుకరించారు.కమిషనర్ ఎంతో ఆప్యాయంగా కార్మిక సంఘాల నాయకత్వాన్ని పలకరించి, కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. కమిషనర్ కి ధన్యవాదాలు తెలపారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు

ఇటీవల వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్‌ని శుక్రవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ జన్ను భాస్కర్ మాట్లాడుతూ నగరం లో కొన్ని సమస్య లు పరిష్కారం చూపాలని తెలిపారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి హకీమ్ నవీద్, సంఘం రాష్ట్ర నాయకుడు దొమ్మటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే : పొన్నం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పెట్రోల్, డీజిల్ ధరలపెంపు నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైందని మాజీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సత్యసాయి గార్డెన్ లో మండల పార్టీ అధ్యక్షుడు సుఖినేసంతాజీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ దేవాదుల నీళ్ల రాక తీవ్ర ఇక్కట్లు పడుతున్న రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సీఎం స్వంత నియోజకవర్గం తప్ప, మిగతా నియోజకవర్గాల అభివృద్ధి శూన్యం గండిపల్లి ప్రాజెక్టుకు తట్టెడు మట్టిపోయలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. సోషల్ మీడియాలో కార్యకర్తలు ఆక్టివ్‌గా ఉండాలి.తెలంగాణ లో మద్యంపారించి వేల కోట్ల ఆదాయంతో పబ్బం గడుపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ లో నిరసన వ్యక్తం చేస్తే అరెస్టులు. చేస్తున్నారన్నారు.నూతన పార్లమెంటు భవన ప్రారంభానికి గిరిజన బిడ్డ అయిన రాష్ట్రపతి ద్రౌపదిముర్మును ఆహ్వానించక పోవడం అనేది గిరిజన జాతిపై వివక్ష చూపడమేనని పేర్కొన్నారు.

అదానీ ఆస్తుల గూర్చి ప్రశ్నించినందుకే రాహుల్ పై పార్లమెంటులో అనర్హత వేటు.కక్ష పూరితంగా రాహుల్ గాంధీని ఇళ్లు ఖాళీ చేయించారు. ప్రాణ త్యాగాలు చేసిన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల కుటుంబాన్ని అవమాన పర్చిన మోడీ ప్రభుత్వం మత ద్వేషాలను రెచ్చగొడితేనే, ఓట్లు పడుతాయన్న యోచన లో బీజేపీ.అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కేడం లింగ మూర్తి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బంక సంపత్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎంపిటిసి ఎలిగేటి ఇంద్ర సేనా రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పిన్నింటి సుష్మా రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్, సర్పంచ్ లు చల్ల మల్లా రెడ్డి, దాట్ల రాములు, చల్ల రవీందర్ రెడ్డి, సింగిల్ విండో డైరక్టర్ ముప్పు మహెందర్, జిల్లుల మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ అక్తర్, సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వార్డు సభ్యురాలు రాజీనామా

నవతెలంగాణ-పాలకుర్తి



సర్పంచ్ భర్త వేధింపులకు అధికార పార్టీకి చెందిన మహిళ వార్డు సభ్యురాలు రాజీనామా చేసిన ఘటన శుక్రవారం మండలంలోని వావిలాలలో చోటు చేసుకుంది. బావిలాల గ్రామానికి చెందిన నాలుగవ వార్డు సభ్యురాలు సూడిద శారద తను చేసిన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్‌కు ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వావిలాల గ్రామ సర్పంచ్ గంటా పద్మ భర్త భాస్కర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ గ్రామంలో రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. గ్రామపంచాయతీ పాలకవర్గంలో జోక్యం చేసుకుంటూ తనను పలుమార్లు అవమానకరంగా మాట్లాడుతూ, దుర్భాషలతో కించపరుస్తూ మహిళా వార్డు సభ్యురాలని కూడా చూడకుండా వ్యవహరిస్తుండడం తట్టుకోలేక వార్డు సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నానని తెలిపారు. గ్రామసభకు సర్పంచ్ కొన్ని సంవత్సరాలుగా హాజరు కాకపోవడంతో ప్రశ్నించినందుకే నాపై కుట్రపూరితంగా సర్పంచ్ భర్త వ్యవహరిస్తున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నీ వార్డుకు ఏ పని చేయను..? ఎవరికి చెప్పుకుంటావో... చెప్పుకో..? అని బెదిరిస్తూ, నాకు ప్రభుత్వ ఉద్యోగం, నా భార్యకు సర్పంచ్ పదవి రెండు ఉన్నాయని నన్ను ఎవరు ఏం చేయలేరని బహిరంగానే అన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఒక మహిళగా సమాజంలో రాజకీయంగా రాణించాలనే ఆకాంక్షతో రాజకీయాల్లోకి వచ్చానని, పంచాయతీలో నిజాలను ప్రశ్నించినందుకు అవమానకరంగా నాపై దుర్భాషలాడుతుండడంతో తీవ్ర మనోవేదనకుగురై వార్డుసభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి పంపించినట్లు ఆమె తెలిపారు.

15 లీటర్ల గుడుంబా ధ్వంసం - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ నిషేధిత గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన గుగులోత్ రాములు అనే వ్యక్తి నాటు సారాను తయారీ చేస్తున్నాడనే సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి 15 లీటర్ల నాటు సారా,100 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. మండలంలో నాటు సారా తయారు చేసిన, అమ్మకాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో సిబ్బంది శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.

నల్ల బెల్లం పట్టివేత - ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని కొల్లాపురం గ్రామంలో ఎస్ఐ రానా ప్రతాప్ ఆధ్వర్యంలో పక్క సమాచారం మేరకు బలుగూరి అశోక్ ఇంట్లో సోదాలు నిర్వహించగా రెండు క్వింటాల నల్లబెల్లం, అశోక్‌ను విచారించగా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బానోతు లింగయ్య నుండి ఆరు క్వింటాల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు. కొల్లాపురం, ఉప్పలపాడులో రెండు చోట్ల50 కేజీలు పట్టుకున్నట్లు తెలిపారు. అశోక్, బానోత్ లింగయ్య, మహేష్‌ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై పోరాడాలి

నవతెలంగాణ-తొర్రూరు

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై జూన్ 4న వరంగల్ ఉమ్మడి జిల్లాలో జరిగే మాదిగల మహాసభకు ముఖ్యఅతిథిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని ఎంఎస్పి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి మందకుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించుకునే దిశగా మాదిగలంతా రాజకీయలకతీతంగా ఏకం కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల మహాసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమారపు వెంకన్న మాదిగ, ఎడవెల్లి సోమశేఖర్ మాదిగ, నకరకంటి వెంకన్న మాదిగ, మంద యాకమల్లు మాదిగ, జగన్ మాదిగ, హెచ్ యాకయ్య మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు వెల్తూరి దిలీప్ మాదిగ, మహంకాళి బుచ్చయ్య మాదిగ, గుండాల రంజిత్ మాదిగ, వెల్తూరి వినయ్ మాదిగ, అల్వాల అజయ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

పట్టపగలే దొంగల బీభత్సం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

చీకటాయపాలెం గ్రామంలో పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించారు. రాయిపల్లి ధనమ్మ అనే మహిళ ఇంట్లో 95 వేల రూపాయల నగదును దోచుకున్నారు. ఉపాధి హామీ పనికి పోయి ఇంటికి వచ్చేసరికి బీరువా తెరిచి నగదు ఎత్తుకెళ్లారని మహిళా వాపోయారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-లింగాల గణపురం



ఆరుబయట నిద్రించే మహిళలు తమ బంగారు ఆభరణాలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండలం పటేల్‌గూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి బండ సోమలక్ష్మి అనే మహిళ ఆరు బయట నిద్రిస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తన మెడలో ఉన్న పుస్తెలతాడును 3.5 గ్రాముల (1,75,000) బంగారం దొంగతనం చేయడం జరిగింది. వారు వెంటనే కేకలు వేయగా చుట్టుపక్కల వారు వారిని వెంబడించగా పారిపోయారు. లింగాలగణపురం గ్రామ ప్రజలందరూ, ఆరు బయట పడుకునే మహిళలు తమ బంగారాన్ని జాగ్రత్తగా భద్రపరచుకోవాల్సిందిగా సూచించారు.

కమ్యూనిస్టుల సపోర్టు లేకుంటే బీఆర్ఎస్‌కే నష్టం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ



నేటి రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టుల సపోర్ట్ లేకుంటే బీఆర్ఎస్ పార్టీకే తీవ్ర నష్టమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా సమితి సమావేశం జువారి రమేష్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి మత రాజకీయాలతో ప్రజలను చీల్చి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న తరుణంలో బిజెపి వ్యతిరేక లౌకికవాద శక్తులన్నీ ఏకమైతేనే సాధ్యమవుతుందని, అందులో కమ్యూనిస్టులు ముందుంటారని బిజెపిని భూస్థాపితం చేయడానికి కమ్యూనిస్టులు ముందుంటారని శ్రీనివాసరావుఅన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపి వ్యతిరేక శక్తులతో కలిసివ్యవహరించాలని సూచించారు. అందుకు ఉదాహరణగా ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలు ఎలాంటి తీర్పునిచ్చాయో, ఈ తీర్పునే 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో కొంత వ్యతిరేకత, సంక్షేమ పథకాలు అమలులో అసంతృప్తి వంటి అనేక సమస్యలు ప్రభుత్వానికి ఇబ్బందులుగా తయారైనవని, ఈ తరుణంలో వారు రాజకీయంగా లౌకికవాద శక్తులతో, ప్రధానంగా కమ్యూనిస్టులతో కలసి ఉంటేనే టిఆర్ఎస్ పార్టీకి లాభం జరుగుతుందని బిజెపిని ఓడించడం సాధ్యమవుతుందని శ్రీనివాసరావు అన్నారు. కమ్యూనిస్టులకు సీపీఐ ప్రజాపోరు యాత్రల ద్వారా, ఇంటింటికి సీపీఐ కార్యక్రమంతో లక్షలాది మందిని కలవడంతో పార్టీ కార్యకర్తలకు ఉత్సాహం వచ్చిందని, ఇది ప్రజల్లో మంచి సంకేతాన్ని ఇచ్చి పార్టీకి పూర్వ వైభవం లభించే విధంగా తయారైందని, ఈ ఉత్సాహంతోనే రాబోయే ఎన్నికల్లో సీపీఐ సీపీఎంలు కలిసి పోటీ చేస్తాయని, ఎన్నికల నాడు బిజెపిని ఓడించే లక్ష్యసాధనగా ఎత్తులు పొత్తులు ఉంటాయని శ్రీనివాసరావు అన్నారు. దామాషా ఎన్నికల విధానం అంటే బూర్జువా పార్టీలకు ఎంతో భయమని, నోట్లు ఇచ్చి ఓట్లు కొని కోట్లు ఖర్చు ఖర్చు పెట్టే ఈ బూర్జువా పార్టీలకు, మైనార్టీ ఓట్లతో మెజార్టీ సీట్లతో రాజ్యమేలుతున్న వీరికి దోపిడి తప్ప, ప్రజా సంక్షేమం ఏ మాత్రం పట్టదన్నారు. దామాషా ఎన్నికల పద్ధతి అమలు అయితే ఈ దేశంలో, రాష్ట్రంలో గానీ డబ్బు రాజకీయాల అంతమై, నీతి నిజాయితీ గల నిస్వార్ధపరులు, కమ్యూనిస్టులు చట్టసభల్లో కచ్చితంగా గెలిచి తీరుతారని చాలెంజ్ చేస్తున్నాను అన్నారు. రాబోయే రోజుల్లో జరిగేది అదేనని, కమ్యూనిస్టులకు మంచి రోజులు వస్తున్నాయని, కార్యకర్తలు తెగించి ప్రజలకు వాస్తవాలు చెప్పి చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకురావాలని పిలుపు నిచ్చారు. జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరుగు భారీ బహిరంగ సభకు జనగామ జిల్లా నుండి వందలాది మంది కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. పోరాటాల గడ్డ జనగామలో తిరిగి మళ్లీ పాత రోజులు రాబట్టడానికి గ్రామ గ్రామాన తిరిగి ఎర్రజెండా ఎగరేసే విధంగా కార్యకర్తలు రాజకీయ చైతన్యవంతులై ఉద్యమ బాట పట్టాలని,జనగామ జిల్లాలో ఎన్నికల్లో సీపీఐ పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతురు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శిలు ఆకులశ్రీనివాస్ ఆది సాయన్నలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి, రావుల సదానందం, పైసా రాములు, చింత కింది అరుణ, కెమిడి మల్లయ్య, చామకూర యాకూబ్, గుర్రం మధు, తోట రమేష్ బొమ్మినేని వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుపై కంకర పోశారు... బీటీ మరిచారు...

కంకరతో నరకయాతన పడుతున్న వాహనదారులు, పాదచారులు - ఈరెంటీ నుండి కంచనపల్లి వరకు12.100



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పిఎంజిఎస్‌వై నిధులు 1043.10 లక్షల రూపాయల అంచనాతో రోడ్డు విస్తరణ పనులు చేయుటకు గత సంవత్సరం అక్టోబర్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీలు పసునూరి దయాకర్, బండ ప్రకాష్‌లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈరెంటీ నుండి గబ్బెట వరకు రోడ్డు విస్తరణ చేసి కంకరపరిచారు. గత రెండున్నర సంవత్సరాలుగా అదే కంకరపై వాహనదారులు,ద్విచక్ర వాహనదారులు పాదచారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కోతులబాధ గ్రామంలోని ప్రజలు, రైతులు ఊరిలోనికి కిరాయికి ఏ వాహనాలు రావడం లేదు అంటున్నారు. అత్యవసర సమయంలో ఆటోలు కూడా ఊర్లోకిరావడానికి జంకుతున్నారని ఆవేదన చెందుతున్నారు. వైద్యులు, బ్యాంకు అధికారులు కూడా గ్రామంలోనికి రావడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలకు కొత్తటైర్లు వేసినప్పటికీరోడ్డుపై తేలిన కంకరకు టైర్లన్నీ కొద్దికాలంలోనే పాడైపోతున్నాయని అంటున్నారు. ఇట్టి కంకర రోడ్డు కంటే మట్టి రోడ్డు ఉంటే బాగుండేదని రోడ్డు వెంటపోయే ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్‌తో రోడ్డుపై వేసిన కంకరపై వెంటనే బీటీ రోడ్డుపూర్తి చేయాలని సంబంధిత గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత పంచాయతీ రాజ్ డీఈ రామలింగయ్యచారిని పలుమార్లు ఫోన్‌లో సంప్రదించగా స్పందిచలేదు.

కంకర వేసి మూడు సంవత్సరాలు అయితాంది : బొక్క యాదయ్య, రైతు



రోడ్డు కంకర వేసి మూడేళ్లు అయితాంది. ఊర్లో నుండి బయటకి పోవాలంటే గండంగా ఉంది. కంకర రోడ్డు వల్ల ఊర్లోకి బ్యాంకు వారు, డాక్టర్లు రావడం లేదు. పంట మార్కెట్‌కి పోవాలన్నా ఇబ్బందికరంగా ఉంది.

రైతులు పండించిన పంట మార్కెట్‌కు పోవాలన్న ఇబ్బంది : ఏనుగు వెంకట్ రెడ్డి



ట్రాక్టర్లు కిరాయికి రానంటున్నారు. సొంత ట్రాక్టర్లు ఉన్న రైతులకు మాత్రం ఇబ్బంది లేకపోగా లేని వారికి చాలా ఇబ్బందిగా ఉంది. బైకు కొత్త టైర్లు వేస్తే మూడు నెలలు రావడం లేదు. దీనితో జనగాం మార్కెట్‌కు పోవాలన్నా గానీ గబ్బెట నాలుగు కిలోమీటర్లు వరకు కంకర ఉండడం వల్ల రైతులు నరకయాతన పడుతున్నారు.

సంబంధిత కాంట్రాక్టర్ పై తగు చర్య తీసుకోవాలి : ఎదునూరి మదర్, ప్రజాసంఘాల నాయకులు



మూడు సంవత్సరాలుగా రోడ్డుపై కంకర వేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ పై ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకొని రోడ్డు మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలి. ఏడు కిలోమీటర్ల దూరం కంకరతో రోడ్డు ఉండడంతో జనం ఆ రోడ్డుకు పోవాలంటే భయప డుతున్నారు. మరీ ముఖ్యంగా రోడ్డు వెంట ఉన్న గ్రామాలైన కోతల బాధ, రామన్నగూ డెం, గబ్బెట గ్రామాల వారు నరక యాతన అనుభవిస్తున్నారు.

వ్యవసాయ పనులకు పోవుటకు ఇబ్బంది అవుతుంది : గాదరి లక్ష్మి, మహిళా రైతు, ఈరెంటీ



వ్యవసాయ పనులకు బావుల కాడికి పోవుటకు ఇబ్బంది అవుతుంది. వరి కోతకు, వడ్లు తెచ్చుటకు ట్రాక్టర్లు పొలం కాడికి రావడం లేదు. రోజు పొలం పనులకు పోవాలన్నా నిత్యం రాళ్ల మీద నడిచినట్లు అవుతుంది. కంకరతో వాహనాల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వెంటనే రోడ్డు పనులు మొదలుపెట్టి రోడ్డు బాగు చేయాలి.

జెడ్పీ చైర్మన్‌ను కలిసిన నూతన డీఎస్పీ రవీందర్



నవతెలంగాణ-ములుగు

జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌ను జెడ్పీ కార్యాలయంలో పదిన్నతిపై వచ్చిన నూతన డిఎస్పి నలువాల రవీందర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రజలతో స్నేహ పూర్వక సంబంధాలు నెలకొల్పి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రభుత్వ ఆశయాలు అమలు అయ్యే దిశగా అడుగులు వేయాలన్నారు.

కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా అసిస్టెంట్ కలెక్టర్



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని శుక్రవారం భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, పూజలు చేశారు. శ్రీ పార్వతి దేవి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ ధర్మకర్త అడప సమ్మయ్య స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఇండియన్ ఆయిల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని సునీత ఫిల్లింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి యధావిధిగా పెట్రోల్ క్రయ విక్రయాలు కొనసాగుతాయని సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ అహల్య దంపతులు తెలిపారు. నెల రోజులుగా ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో కొనసాగే పెట్రోల్ బంక్ మూతపడడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో సంబంధిత ఆయిల్ కంపెనీ యాజమాన్యం చెల్పూర్ కు చెందిన సునీత ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యమైన లక్కం ప్రభాకర్ అహల్య దంపతులకు గణపురం పెట్రోల్ బంక్ పూర్తి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. దీంతో శుక్రవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పెట్రోల్ అమ్మకాలను ప్రారంభించారు. నెల రోజులుగా ఇబ్బందులు పడ్డ వినియోగదారులు పెట్రోల్ బంక్ ప్రారంభంతో ఊపిరి పీల్చుకున్నారు. తమ ఆధ్వర్యంలో నాణ్యమైన పెట్రోల్ అందించడంతోపాటు రైతులకు మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ప్రభాకర్ అహల్య దంపతులు అన్నారు.



యోగాతో హైపర్ టెన్షన్ రాకుండా చేసుకోవచ్చు

నవతెలంగాణ-గణపురం

యోగాతో మానసిక ప్రశాంతతతోపాటు హైపర్ టెన్షన్ బిపి రాకుండా చేసుకోవచ్చని సునీత సిద్దయ్య అన్నారు. శుక్రవారం కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో రెండో రోజు హార్ట్ ఫుల్ సంస్థ నోడల్ కోఆర్డినేటర్ బాలకష్ణ ఆధ్వర్యంలో యోగ మహోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ధ్యానం యొక్క ప్రాముఖ్యత. ఫ్యామిలీ రిలేషన్ పెంచుకోవడానికి చేయవలసిన ఆసనాలను క్షుణ్ణంగా చేపించారు. యోగ వల్ల ఆరోగ్య సమస్యలు తీరుతాయన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేయడం వల్ల దఢమైన ఆరోగ్యాన్ని కలిగి ఉండగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్స్ ప్రకాష్. రామకష్ణ. తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని నాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రొక్కల చిన్నమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. మాజీ ఎంపీపీ ఇస్నపు రవి, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నూరి రవి,బూత్ అధ్యక్షులు అశోక్, శంకర్, పెద్ద మల్లేష్, పేరుక రమేష్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

వానకాలం-2023 పంటకాలం కోసం రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను మహదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయశాఖ అధికారి ఏం ప్రభావతి, ఏఈఓ ధర్మేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎకరానికి 12 కిలోల చొప్పున ఒక బస్తా(30 కిలోలు) రెండున్నర ఎకరాలకు సరిపోతుందని అన్నారు. ఈ జీలగ విత్తనాలను పొలంలో చల్లి 45 రోజుల తర్వాత పూత దశలో నేలలో కలియదున్ని మురగదమ్ము చేస్తే భూసారం పెరుగుతుందన్నారు. ఈ విత్తనాల పూర్తి ధర కిలోకు రూ.80 కాగా రాయితీ రూ.52 , రైతు చెల్లించాల్సిన ధర 28 రూపాయలు అన్నారు. తద్వారా 30 కిలోల బస్తాకు రూ.842 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విత్తనాలు కావాల్సిన వారు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డుతో మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఆయిల్ పామ్ సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -మహాముత్తారం

బోర్వెల్ సదుపాయం ఉండి, నీరు ఇంకె స్వభావం గల నేల ఉండి ఆయిల్ పామ్ పంట సాగుకు ఆసక్తి ఉన్న రైతులు సమీప రైతు వేదికలోని ఏఈఓకు జూన్ 5వ తేదీ లోపు దరఖాస్తు తీసుకోవాలని ఏవో సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు. ముందు దరఖాస్తు ఇచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇప్పటివరకు మండలంలోని 35 మంది రైతులు 107 ఎకరాలలో పంట సాగు చేస్తున్నారన్నారు. ఆయిల్ వంట సాగు కొరకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీ, 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ ఐదు ఎకరాల పైన ఉన్న రైతులకు 80శాత సబ్సిడీపై డ్రిప్ పరికరాలు రూ.12000 విలువైన మొక్కలను 90శాతం సబ్సిడీపై రూ.1140 ఎకరానికి ఇస్తారన్నారు. పంట యజమాన్యం, అంతర పంటల సాగు కొరకు ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగు సంవత్సరాలు ఇస్తారన్నారు. ఆసక్తి కలిగిన రైతులు ఏఈఓ ను. సంప్రదించాలని సూచించారు.

30న అంటరానితనం నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

ఈనెల 30న కర్కపల్లి గ్రామంలో అంటరానితనం నిర్మూలన పై అవగాహనా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీలపై దాడుల నివారణ హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతిని తొలగించుట అంశంపై. సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సంఘాల నాయకులు హాజరు కావాలన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్

నవతెలంగాణ-ములుగు

ప్రవేట్ పాఠశాలలో ముందస్తు ఫీజుల దోపిడీ అరికట్టాలని,ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రన చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్ విద్యాశాఖ అధికారులను కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు మండల కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రన చట్టం అమలు చేయాలని డిమాండ్



చేశారు. ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా బ్రాంచీల పేరుతో అనుమతి లేకున్నా కానీ నూతన పాఠశాలలు ప్రారంభిస్తున్నారని అన్నారు. మండల,జిల్లా అధికారులు స్పందించి బ్రాంచీల పేరుతో ప్రారంభిస్తున్న పాఠశాలల పై చర్య తీసుకొని మూసివేయాలని అన్నారు. అనుమతి లేకున్నా కానీ ముందస్తు అడ్మిషన్లు చేస్తూ, హెూడింగ్ పెడుతున్న కానీ కనీసం జిల్లా అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. హాస్టల్ బుకింగ్ పేరిట విద్యార్థుల దగ్గర్నుంచి ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగానే యూనిఫామ్స్, బుక్స్ తీసుకోవాలని మెసేజ్లు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించ కుంటే పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, సాదు రాకేష్, సోషల్ మీడియా ఇంచార్జీ సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు నివేశస్థలాలు ఇప్పించాలి

మంత్రి, జెడ్పీ చైర్మన్‌లకు జర్నలిస్టుల వినతి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో వివిధ అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌కు ములుగు జర్నలిస్టులు యూనియన్‌లకు అతీతంగా శుక్రవారం వినతిపత్రం అందించారు. వివిధ దిన పత్రికలలో, వివిధ శాటిలైట్ టీవీ ఛానళ్లలో, పనిచేస్తున్న జర్నలిస్టులు బీపీఎల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా జీవిస్తున్నమని మంత్రి సత్యవతి రాథోడ్ కు,



జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ లకు వివరించారు. జిల్లా కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టుగా సేవలు అందిస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో వార్తలతో పాటు మావంతుగా ఉద్యమంలో చూరుకుగా పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. మంత్ర సత్యవతి మాట్లడూతా జర్నలిస్టులు కోరిన న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని త్వరలోనే జిల్లాలోని జలిస్టులకు నివేషా స్థలాలతో పాటు ఇండ్ల నిర్మాణానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జర్నలిస్టులు నర్ర రఘువీర్, గాదం దేవేందర్, గజ్జి రాజేష్, గుగ్గిల్ల సుజన్, కోరె అరవింద్, పోలోజు రామూర్తి, పోన్నాల స్వామి, ముకులోతు శరత్, తడుక హరిష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు వెంటనే ప్రకటించాలి : బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిసి బంధు వెంటనే ప్రకటించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘము భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సబ్బండ వర్ణాలు సకల జనుల సమ్మె చేశారన్నారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన బీసీ బిడ్డలు విశ్వబ్రాహ్మణ శ్రీకాంత్ చారి కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ చాలా మంది ప్రాణ త్యాగాలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న బీసీ జనాభా 56శాతం ఉన్నదన్నారు. రాష్ట్రంలోనే నిరుపేద బీసీ కుటుంబాలు చాలా ఉన్నాయని, నిరుద్యోగ విద్యార్థులు తెలంగాణ వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడారని, కానీ



ఇప్పటివరకు ఏ ఒక్కరి కూడా న్యాయం చేయలేదని చెప్పారు. ఇప్పటికైనా బీసీ పదకొండు కులాల ఫెడరేషన్లకు ప్రతి ఫెడరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయించాలని ఫెడరేషన్కు పాలకమండలి చైర్మన్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న ఎంబీసీ, బీసీ కులాలకు రూ.2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యాదవ కులస్తులకు సబ్సిడీ రుణంతోటి గొర్లిస్తాని ఎలక్షన్ల ఎన్నో హామీలిచ్చి ఇప్పటివరకు 50శాతం కూడా అమలు కాలేదని, రెండో విడత గొర్ల పంపిణీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. ప్రభుత్వం యాదవులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న రజక, నాయి బ్రాహ్మణ కులస్తులకు ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చారు, అమలు కావడం లేదన్నారు. ప్రగతి భవన్ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి 30000 మోడ్రన్ సెలూన్ మంజూరు చేస్తానని ఇప్పటివరకు ఒక షాపు కూడా మంజూరు చేయలేదని అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలు పేపరు ప్రకటనకే పరిమితమయ్యాయన్నారు. బీసీలకు బీసీ బంధు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. కులవృత్తుల వారికి రూ.లక్ష సబ్సిడీ రుణాలు, 50 ఏళ్ళు దాటిన బీసీలకు ఆసరా పింఛన్లు ఇవ్వాలన్నారు.



27, 28న మహానాడుకు తరలిరావాలి

టీడీపీ జిల్లా ఇన్‌చార్జి ఏర్ల వెంకన్న

నవతెలంగాణ- ములుగు

ఈనెల 27, 28న రాజమండ్రిలో నిర్వహించే టిడిపి మహానాడుకు ములుగు జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని టిడిపి జిల్లా ఇన్చార్జి ఏర్ల వెంకన్న పిలుపునిచ్చారు.శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి జిల్లా ఇన్చార్జి ఏర్ల వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 27,28 న రాజమండ్రిలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నారని దీనికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా నుంచి టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనీ మహానాడు ను విజయవంతం చేయాలనీ కోరారు. రానున్న రోజుల్లో ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరేస్తామని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు సూచించారు.



108 పైలెట్ వృత్తి కత్తి మీద సాములాంటిది

మేనేజర్ మెరుగు నరేష్

నవతెలంగాణ - ములుగు

108 అంబులెన్స్ పైలెట్ల వృత్తి కత్తిమీద సాములాంటిదని, నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో నిబద్ధతగా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తారని 108 ములుగు, భూపాలపల్లి జిల్లాల మేనేజర్ మెరుగు నరేష్ అన్నారు. జాతీయ పైలెట్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ములుగులో 108 పైలెట్లు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 108 అంబులెన్ల నిర్వహణలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ల పాత్ర ఇంత ముఖ్యమైనదో సరైన సమయానికి గమ్యానికి చేర్చే పైలట్ల బాధ్యత కూడా అంతే ముఖ్యమైనది అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలను రక్షించే వీరులుగా ప్రస్తుతం పరిగణించబడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 108 పైలెట్లు సాయిరెడ్డి, రాజు, అనిల్, శంకర్, సారంగం, రాజేందర్, రణధీర్, ఈఎంటీలు పాల్గొన్నారు.

కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి

నవతెలంగాణ-గోవిందరావుపేట

దేశవ్యాప్తంగా తొమ్మిది సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో బిజెపి మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో కృష్ణవేణి హాజరై మాట్లాడారు. జన సంపర్క్ అభియాన్ మే 30 నుంచి జూన్ 30 వరకు జరిగే కార్యక్రమంలో మండల కమిటీ శక్తి కేంద్ర ఇంచార్జ్ లు బూత్ కమిటీల అధ్యక్షులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేక గాలి వీస్తోందని, బిజెపికి అనుకూల పవనాలు ఉన్నాయని రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. జిల్లా కార్యదర్శి చౌగాని స్వప్న జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్ ,సీనియర్ నాయకులు, సూరపనేని వెంకట సురేష్, కొత్త సుధాకర్ రెడ్డి ,యార్లగడ్డ నాగేశ్వరరావు , మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అంతి రెడ్డి రమాదేవి ,దావుల స్వప్న , మండల ఉపాధ్యక్షుడు బూర్గుల చంద్రమౌళి, మూల కుమార్, రాజారపు రామచంద్రు ,మండల శ్రీకాంత్, బర్ల సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లతో కుమ్మక్కైన బీఆర్ఎస్ ప్రభుత్వం

బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులు నడ్డి విరుస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆరోపించారు. పార్టీ ములుగు మండల కార్యవర్గ సమావేశం ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ములుగు మండల ప్రధాన కార్యదర్శి ఒజ్జెల కిరణ్ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని విమర్శించారు. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయని, రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. తరుగు పేరుతో మిల్లర్లు రైతుల నుండి 5-6 కిలోల ధాన్యం దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మంత్రులు కబ్జాదారులుగా మారారని విమర్శించారు. మహా జన సంపర్క్ అభియాన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ములుగు నియోజకవర్గంలో కమలం జెండా ఎగరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, నియోజకవర్గ నాయకులు భూక్యా జవహర్ లాల్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు జినుకల కష్ణకర్ రావు, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు రాయికంటి పరమేశ్వర్, యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గాదం కుమార్, సీనియర్ నాయకులు కాగితపు మొగిలి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షలు లక్ష్మణ్, హరీష్, మండల బీజేపీ ఉపాధ్యక్షులు కట్టయ్య పాల్గొన్నారు.

వడ్ల కొనుగోళ్లను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-రేగొండ

వడ్ల కొనుగోలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని బిజెపి అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చెంచుపల్లి గ్రామంలో గల గోదాంను బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించి ఆమె మాట్లాడారు. వారం రోజులుగా రైతులు పండించిన పంటను గోదాం వద్దకు ట్రాక్టర్ కిరాయి చెల్లించి తీసుకొచ్చి వారం రోజులనుండి పడిగాపులు కాస్తున్నారన్నారు. వడ్ల బస్తాలను గోదాం లొ దించుకోకపోవడం నిర్లక్ష్యమే అన్నారు. మిల్లు యాజమాన్యం తో మాట్లాడి వడ్లను దింపుకోవాలని కోరారు. గోదాం వద రైతులకు కనీస వసతులు కూడా లేవన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య రాష్ట్ర నాయకుడు రఘునాథ రెడ్డి చదువు రామచంద్ర రెడ్డి ఏడునూతుల నిషిధర్ లింగంపల్లి ప్రసాద్ రావు వేణురావు పెండల రాజు మల్లేష్ కిరణ్ రాకేష్ దాసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీతక్క ఫ్లెక్సీపై స్టిక్కర్ అంటించండి

జీసీసీ అధికారులపై ఏ ఎంసీ చైర్మన్ ఫైర్

వాజేడు మంత్రి పర్యటనలో ఫ్లెక్సీల రగడ

నవతెలంగాణ-వెంకటాపురం



ములుగు జిల్లా వాజేడు మండలంలో మంత్రి సత్యవతి రాథోడ్ పూసురు సమీపంలో జీసీసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జీసీసీ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై బీఆర్ఎస్ నాయకులు నూగురు మార్కెట్ కమిటీ చైర్మెన్ బోదెబోయిన బుచ్చయ్య అసహనం వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గం లో పెట్రోల్ బంక్ ఏర్పాటు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రోటో కాల్ పాటించరా.. అని మండిపడ్డారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, భద్రాచలం ఎమ్మెల్యే పొందేం వీరయ్య ప్రోటోకాల్ విస్మరించి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తారా ? సీతక్క ఫ్లెక్సీపై స్టిక్కర్ అంటించండి అంటూ మండి పడ్డారు. చైర్మెన్ ఆగ్రహంతో జీసీసీ సిబ్బంది సీతక్క ఫ్లెక్సీని తొలగించారు. పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ శిలాఫలకంపై సైతం స్థానిక కోఆప్షన్ సభ్యులను విస్మరించి ములుగు ఎమ్మెల్యే పేరు ఎలా పెడతారు అంటూ స్థానిక ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధును భద్రాచలం ఎమ్మెల్సీగా పేరు ప్రచురించడంతో నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం కూడా జీ సీసీ అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందంటూ జీసీసీ అధికారుల తీరుపై స్థానిక ప్రజాప్రతినిధుల్లో అసంతృప్తి నెలకొంది. ఏదిఏమైన జీ సీసీ అధికారుల ఫ్లెక్సీ రగడ ఏజన్సీలో హాట్ టాపిగా మారింది.

మంత్రి, కార్పొరేషన్ చైర్మన్ల పరామర్శ

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామపంచా యతీ పరిధి మాజీ ఎంపీ సీతారాం నాయక్ కుటుంబ సభ్యులైన ములుగు వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ కీశే భూక్య రుక్కమ్మ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూక్య రమణ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి చిత్ర పటాలకు శుక్రవారం రాష్ట్ర గిరిజన,స్త్రీ -శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్,ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ. జెగదీశ్వర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ట్రైకార్ ఛైర్మన్ రామచంద్రు నాయక్, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ వాల్య నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు జడ్పిటిసి సకినాల భవాని, బీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు ములుగు ప్రవీణ్, వెంకటపూర్ రమణా రెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

చందా బాబుకు జేఏసీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ- ములుగు

అనారోగ్యంతో క్షీణించి మంచాన పడ్డ సీనియర్ జర్నలిస్టు, సామాజిక రచయిత సందబాబును ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ శుక్రవారం పరామర్శించారు. సందబాబు తల్లి ఈ మధ్యకాలంలో మృతిచెందగా సంద బాబు ఆరోగ్యం కూడా బాగోలేదని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంద బాబు ఒంటరి మహిళల కోసం, అనాథల కోసం, దివ్యాంగుల కోసం, వద్ధుల కోసం, మాతా పీత వెల్ఫర్ సొసైటీ స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన సందబాబు నిత్యం ప్రజే సేవలు పాటుపడుతున్నాడన్నారు. ముసలయ్యా ఆలయ ప్రచార కార్యదర్శి గడ్డమీది వెంకటేశ్వర్లు, రజక సంఘం వెంకటాపూర్ మండల నాయకులు నాంపల్లి శంకర్, సారయ్య ఉన్నారు.

సంద బాబుకు ఉపాధ్యాయ బృందం ఆర్థికసాయం

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న తాడ్వాయి విద్యా వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న, సీనియర్ జర్నలిస్టు, సామాజిక రచయిత, మాతా- పితా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు సంద బాబును శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సంద బాబు ఇటీవల అనారోగ్యానికి గురై ములుగు హస్పటల్ వైద్యం పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది రూ.31,401 మండల విద్యాశాఖ అధికారి యాప సాంబయ్య చేతుల మీదుగా శుక్రవారం బాధితునికి అందజేశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు అల్లెం భాస్కర్, బాబురావు, నారాయణరావు, చంద్రమౌళి, పాపారావు. నరేంద్ర కుమార్, పెనక వెంకటేశ్వర్లు, కొత్త రవీందర్ ,వెంకన్న ,సిఆర్పిలు కళ్యాణి ,రవికుమార్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు, కంప్యూటర్ ఆపరేటర్ కోగిల సారయ్య ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

వెంకట్‌రెడ్డికి ఘన నివాళులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం బెగ్లూర్ గ్రామ వాస్తవ్యులు సంతోషపు రాజి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. శుక్రవారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పూలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం కేంద్రానికి చెందిన పల్లకొండ సమ్మయ్య, సుమలత దంపతులు అకాల మరణం చెందడంతో వారి పిల్లలు అనాథలు అయ్యారు. వారికి ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కేతిరి రాజయ్య రు. 2000 ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నిరుపేద బిడ్డలు చిన్న వయసులో తల్లితండ్రులను కోల్పోవడం బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో విద్యపరమైన సాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేతిరి సదయ్య, ప్రధాన కార్యదర్శి పులి చేరి సంపత్, ఉపాధ్యక్షులు దుద్యాల రాయమల్లు, కోశాధికారి దిగజాల రాజయ్య, కార్యదర్శి శీలం దుర్గారావు, ప్రచార కార్యకర్త పాలకొండ సమ్మయ్య, రాజు, సమ్మయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని రేపాక గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలను శుక్రవారం వరంగల్ రూరల్ జెడ్పి చైర్ పర్సన్, భూపాలపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరామర్శించారు. రేపాక గ్రామానికి చెందిన కుర్రే అరుణ, మండల రమక్క నర్సింగాపురం గ్రామానికి చెందిన కంజుల రవి ఇటీవల వివిధ కారణలతో మతిచెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి మతి గల కారణాలు అడిగి తెలుసుకుని ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం రేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పగడాల ఐలయ్య సతీమణి వసుమతి దేవి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే రేపాక గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త రాయరకుల శ్రీనివాస్ ఇటీవల ఎడ్ల బండి తగిలి కాలు విరగడంతో ప్రమాదానికి గల కారణాలు అతని ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సాయిని విజయ స్థానిక సర్పంచ్ పొనగంటి తిరుపతి, ఎంపీటీసీ సుజాత నరసయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ మహేందర్ బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ నాయకులు మైసబిక్షపతి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శనివారం 27 మే 2023

పాలిసెట్ ఫలితాల్లో మిథిలేష్‌కు రాష్ట్రస్థాయి 18వ ర్యాంకు



నవతెలంగాణ-నర్సంపేట

పాలిసెట్ ఫలితాల్లో గీతాంజలి డీజీ స్కూల్ కు చెందిన కే.మిథిలేష్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి 18వ ర్యాంకు సాధించాడు.జిల్లా స్థాయిలో 2వ ర్యాంకుతో ప్రతిభా కనపరిచాడు. విద్యార్థి మిథిలేష్ ను పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అభినందించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకు రావడం పాఠశాలకు గర్వకారణమని సంతృప్తి వ్యక్తం చేశారు.

భూకబ్జా కేసులో వ్యక్తి అరెస్టు.. రిమాండ్ తరలింపు

నవతెలంగాణ-కాజీపేట

భూమిని అక్రమంగా కబ్జా చేసిన కేసులో నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన శుక్రవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. కాజీపేట సీఐ సార్ల రాజు తెలిపిన వివరాల మేరకు వడ్డేపల్లికి చెందిన రిటైర్డ్ టీచర్ కటకం కిషన్ కాజీపేట పోలీస్ స్టేషన్ కు వచ్చి వారికి సంబంధించిన రెండు ప్లాట్లను, కటకం సంతోష అనే వ్యక్తి పట్టాదారులను మోసం చేసి తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మడం జరిగింది. తప్పుడు పత్రాలు సృష్టించి ప్లాట్లను అమ్మారని కటకం కిషన్, సంతోష్ ను వెళ్లి అడుగగా ఫిర్యాది వద్ద ఉన్న డాక్యుమెంట్లను సంతోష్ దౌర్జన్యంగా బలవంతంగా లాక్కొని వెళ్లడం జరిగిందన్నారు. అక్రమంగా భూమిని కబ్జా చేసి నకిలీ పత్రాలు సృష్టించిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కటకం కిషన్ ఫిర్యాదు చేయగా పోలీసులు కటకం సంతోష్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

కిట్స్‌లో రెండవ రోజు కొనసాగుతున్న క్రీడలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వరంగల్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం రెండవ రోజు బాలురు, బాలికలు, పురుషులు, మహిళల కోసం వరంగల్ జిల్లాబ్యాడ్మింటన్ టోర్నమెంట్-2023 క్రీడాపోటీలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బ్యాట్ వైస్ ప్రెసిడెంట్, డబ్ల్యుడీబీఏ జనరల్ సెక్రటరి ప్రొఫెస్ పింగిళి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణకి అనుబందంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో శుక్రవారం సెమీఫైనల్ విజేతల వివరాలను ఆయన వెల్లడించారు. సెమిఫైనల్స్ అండర్-11 సెమీఫైనల్స్ సింగిల్స్ బాలుర విభాగంలో కె.జస్‌ప్రీత్, ఎస్.అక్షయ్, బాలికల విభాగంలో మనస్విని, సీహెచ్.దిశిత, అండర్-13 సింగిల్స్ బాలుర విభాగంలో ఎస్.శ్రీచేతనశౌర్య, ఎస్.అక్షయ్, బాలికల విభాగంలో బి.మనస్విని, ఇ.ఐశ్వర్య, అండర్-13 డబుల్స్ బాలుర విభాగంలో ఎల్.అమృతరావు, ఎస్.శ్రీచేతన్, రాజీవ్‌రెడ్డి, ఎస్.అక్షయ్, అండర్-13 బాలికల విభాగంలో బి.మనస్విని, మరియాఉమ్మియమెన్, అండర్-15 సింగిల్స్ బాలుర విభాగంలో ఎస్.చేతన్‌శౌర్య, ఎస్.రాహుల్‌సాయి. అండర్-15 సింగిల్స్ బాలికల విభాగంలో వి.వీక్షిత, ఎం.శ్రేష్ఠ, అండర్-15 డబుల్స్ బాలుర విభాగంలో ఎం.సాయిసత్య, ఎం.శ్రీహర్ష, ఎం.చరణ్‌తేజ్, స్వాగత్‌రాయ్, అండర్-15 డబుల్స్ బాలికల విభాగంలో ఆసిస్‌కౌర్, మరియమ్‌ఉమ్మయ్‌మెన్, అండర్-17 సింగిల్స్ బాలుర విభాగంలో శౌర్యకిరన్, ఎస్.అఖిల్‌రావు, అండర్-17 సింగిల్స్ బాలికల విభాగంలో ఎం.కీర్తి, ఇ.నిఖితరావులు సెమిఫైనల్స్‌కు చేరుకున్నట్లు ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో డబ్ల్యుడీబీఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.రమేష్‌కుమార్, కోశాధికారి డి.నాగకిషన్, జేఎస్‌ఎస్ ఇండోర్ స్టేడియం కోచ్‌లు యం.శ్రీధర్, కె.రమేష్, డబ్ల్యుడీబీఏ సభ్యులు వి.టి.ప్రసాద్, ప్రొఫెసర్ దయానిధి, కిట్స్ డబ్ల్యు, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ యం.శ్రీనివాస్ రెడ్డి, జాతీయ ఎంపైర్‌లు, కొమ్ము రాజేందర్, హన్మంతరావు, శ్యామ్‌సుందర్, భాస్కర్, కృష్ణవేణి, అరుణ్, శైలజ, నరేందర్, వెంకటస్వామి, రాహుల్, 250 మంది క్రీడాకారులు, తల్లిదండ్రులు, పీఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల తయారీ షెడ్డులో అగ్ని ప్రమాదం

రూ.3 లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

వినాయక విగ్రహాల తయారు షెడ్డులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని ఫర్నిచర్ కాలి బూడిద అయిన సంఘటన భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ బస్టాండ్ సమీపంలోని షెడ్డులో కొంతకాలంగా దూకే కష్ణంరాజు వినాయకుల విగ్రహాలను తయారు చేస్తున్నాడు. శుక్రవారం షెడ్ లో మంటలు ఏర్పడి పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు ప్రమాద సమయంలో సమీప దారి నుండి వెళుతున్న ఎలుకతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి గ్రామస్తుల సాయంతో మంటలు ఆర్పించే ప్రయత్నం చేశారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు ఫైర్ సిబ్బంది వచ్చే లోగా ఫర్నిచర్ కాలి బూడిదయింది. సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు బాధితుడు కష్ణంరాజు తెలిపారు.

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన వారిపై కేసు నమోదు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ఇందిరమ్మకాలనీ నందు ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుడిసెలు వేస్తున్న వారిపై శుక్రవారం కాజీపేట పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. ఇందిరమ్మ కాలనీని కాజీపేట ఏసీపి శ్రీనివాస్, సీఐ సార్ల రాజులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీపేట గిరిధర్ దశరథం రెడ్డి కాజీపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి కాజీపేట పరిధిలోని ఇందిరమ్మ కాలనీ నందుగల ప్రభుత్వ భూమిలో కొంత మంది అక్రమంగా గుడిసెలు వేసుకున్నారని, అట్టి వారిని గుడిసెలు ఖాళీ చేయాలని కోరినప్పటికీ ఖాళీ చేయడం లేదని దరఖాస్తు ఇవ్వగా గుడిసెలు వేసిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీకి వెళ్లి గుడిసెలు వేసిన ప్రజలతో మాట్లాడి వారి బాధలు తెలుసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని, గొడవలకు వెళ్లకుండా సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు 100కు డయల్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై రవికుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ సప్లై పైన ప్రత్యేక దృష్టి

బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్



వాటర్ సప్లై పైన ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారు లతో నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వ హించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈసందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ వాటర్ సప్లై పై నియమించిన నిపుణుల సలహాలు, సూచనలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేయాలని, వాటర్ సప్లై గురించి గత వారం రోజుల నుండి నాలుగు ఫిల్టర్ బెడ్ లను సందర్శించి స్థానికం గా అక్కడి పరిస్థితులను గమనించిన నేపథ్యంలో ప్రాధాన్యత క్రమం లో వరంగల్ మహా నగరంలో రోజు నీటి సరఫరా జరిగేలా చూడాలని, బాటిల్ లింక్స్ ను అరికట్టా లని, లీకేజీ ఏరియా లను, తక్కువ ప్రెషర్ ప్రాంతా లను, కంట్రోలింగ్ వాల్స్ ను గుర్తించడం వంటి అంశాలను అధ్యయనం చేసి 10 రోజుల్లో పూర్తి చేసి డాక్యుమెంటేషన్ తో నివేదిక అందజేయాలని కమీషనర్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది నీ ఆదేశించారు.ఈ సమావేశంలోబల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ప్రత్యేక కన్సల్టెంట్స్ రవి కుమార్, ఈఈ లు రాజయ్య, శ్రీనివాస్, బీఎల్ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్, సంజయ్ కుమార్, డీఈ లు రవికుమార్, నరేందర్, సంతోష్ బాబు, రవి కిరణ్, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్‌లు పాల్గొన్నారు.

ఫుడ్ పార్కింగ్ స్థలాలు హాంఫట్..!

సర్వే నెంబర్ 813లోని ప్రభుత్వ భూమిలో రియల్టర్ల పాగా
కోట్లల్లో బేరసారాలు.. మ్యాపుల్లోనే ప్లాట్ల అమ్మకాలు..
రోడ్డు కోసం పేదల గుడిసెలను తొలగించేందుకు అడ్డదారులు..
తూతూ మంత్రంగా అధికారుల చర్యలు



నవతెలంగాణ-నర్సంపేట

ఫుడ్ పార్కింగ్ పరిశ్రమలు నెలకొల్పేందుకు కేటాయించడానికి సిద్ధం చేసిన ప్రభుత్వ భూములను రియల్టర్లు మాయం చేసేందుకు పావులు కదుపుతున్నారు. వెంచర్ రోడ్డుకు పేదల గుడిసెలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగించేందుకు రియల్టర్లు అడ్డదారులు తొక్కుతున్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గుడిసెవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు, ఆ పార్టీలో రియల్టర్ల ముసుగులోని కొందరు నాయకులు గండికొడుతున్నారని విమర్శలు వెలువడుతున్నాయి. కొన్నాండ్ల క్రితం ఫుడ్ పార్కింగ్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి భూసేకరణ కోసం రెవెన్యూ శాఖకు ఉత్వర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మౌళిక సదుపాయాల సంస్థకు పట్టణంలోని నెక్కొండ రోడ్డు కాకతీయ నగర్ సమీపంలో సర్వే నెంబర్ 813లోని 80ఎకరాల్లో తొలుత 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ప్రతిపాదన నివేదించారు. ఈ ప్రక్రియ ఒక వైపు కొనసాగుతుండగా మరోవైపు రియల్టర్లు ప్రభుత్వ భూముల్లో చొరబడి అక్రమంగా కైవసం చేసుకొనేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇందుకోసం ఇటీవల అధికార పార్టీకి చెందిన కొందరు రియల్టర్లు దీని పక్కనే ఉన్న పట్టా భూములను కొనుగోలు చేశారు. మ్యాప్‌ల్లోనే ప్లాట్‌లను పేర్కొంటూ అమ్మకాలకు పూనుకున్నారు. ఇలా యధేచ్ఛగా ఫుడ్ పార్కింగ్ ప్రతిపాదిత స్థలాలు అన్యాక్రాంతమవుతున్నా రెవెన్యూ అధికారులు నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. ఆందోళనలతో ఇటీవల నెక్కొండ రోడ్డు పక్కన రియల్టర్‌లు పాతిన పలు చోట్ల హద్దు రాళ్లను తాత్కాలికంగా తొలగించారు. ప్రభుత్వ భూములను రక్షించడానికి శాశ్వత చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



గుడిసెలను తొలగించడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని పోరాటాలతో అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం భూములని కాజేసేందుకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చొరవ చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గుడిసెలను తొలగించడానికి రియల్టర్ల పావులు..!

పట్టణంలోని కాకతీయ నగర్ సర్వే నెంబర్ 601/1/లో 1.39 ఎకరాల ప్రభుత్వ భూమిలో రెండున్నరేండ్ల క్రితం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఓ భూ కబ్జాదారుడు కొన్నేండ్లుగా ఈ భూమిని ఆక్రమించుకొని ఏకంగా రియల్టర్‌లకు అమ్మేశాడు. నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి పక్కనే ఉన్న భూములు ఎకరాకు కోట్లల్లో ధర పలుకుతున్నాయి. ఈ ఆక్రమణనుఅడ్డుకొని సీపీఐ(ఎం) గుడిసెలు వేసి పేదలకు నీడనిచ్చింది. పేదలను ఖాళీ చేయడానికి పోలీసులను ప్రయోగించినా ఫలితం లేకుండా పోయింది. రౌడీ మూకలను ఉసిగొల్పి దాడులు సృష్టించినా పేదలు ఎదుర్కొని తిరగబడి గుడిసెలను కాపాడుకున్నారు.

ఇటీవల ఈ భూమి సమీపంలో కొందరు అధికార పార్టీకి చెందిన రియల్టర్లు



2.28 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసి వెంచర్‌కు సిద్ధం చేశారు. ఆ పక్కనే ఉన్న 813 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించేసి వెంచర్‌లో కలుపుకునే ప్రయత్నం చేశారు. రెవెన్యూ అధికారులు హద్దు రాళ్లను తొలగించేశారు. అయినా వదలకుండా ఈ వెంచర్‌కు రోడ్డు కోసం ప్రధాన రహదారి పక్కనే ఉన్న పేదల గుడిసెలను తొలగించడానికి పావులు కదుపుతున్నారు. పోలీసులు అర్ధరాత్రి గుడిసెలను ఖాళీ చేయాలని ఒత్తిడి తీసుకొచ్చారు. వీరితో భూకబ్జాదారులు, రియల్టర్‌లు ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పేదల గుడిసెల జోలికొస్తే తిరుగుబాటు తప్పదు : హన్మకొండ శ్రీధర్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి, నర్సంపేట



ప్రభుత్వ భూమిలోకొన్నేండ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్నారు. భూకబ్జాదారుడు ప్రభుత్వ భూమిని రియల్టర్‌లకు అమ్ముకోవడాన్ని సీపీఐ(ఎం)అడ్డుకొంది. పేదలు తలదాచుకొనేందుకు గుడిసెలు వేసుకొని రక్షించారు. రెండున్నరేండ్లుగా జీవనంసాగిస్తూ వస్తున్నారు. కొందరు రియల్టర్‌లు తమ వెంచర్‌కు దారి కోసం పేదల గుడిసెలను ఖాళీ చేసే కుట్రలకు దిగారు. పక్కనే ఉన్న ఫుడ్ పార్కింగ్ కేటాయించిన స్థలం కూడా ఆక్రమించేశారు. అధికారులు చర్యలు చేపట్ట కుండా వారికి కొమ్ముకాయడం సరైంది కాదు. గుడి సెల ను ఖాళీ చేయించే చర్యలు మానుకొని ఫుడ్ పార్కింగ్ స్థలాన్ని కాపాడాలి. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి. లేకపోతే పోరాటాలతో అడ్డుకోవాల్సి ఉంటుంది.

సాదాసీదాగా మండల సభ

సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆరోపించిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక మదర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం మండల సర్వ సభ్య సభ ను ఎంపీపీ కమల అధ్యక్షతన నిర్వహించారు.కానీ ఈ సభ నత్త నడకన పేరుకు మాత్రమే జరిగింది.ఎప్పటిలాగే అధికారులు కేవలం వారి పని తీరును నివేదికల రూపం లో బాగంగా చదివి వినిపించారు తప్పా...! వారు చేసిందేమీ లేదని ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఆగ్రహంవ్యక్తం చేశారు. ప్రతిసారి గ్రామాల్లోని సమస్యలను మీటింగ్ లో ఆఫీసర్లుకు చెప్పినప్పటికి వాటి పరిష్కారం కావడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుకొమ్ము తండాలో మిడిల్ ఫోల్స్ లేవని ప్రతిసారి సభలో వారి దృష్టికి తీసుకు వచ్చిన విద్యుత్తు శాఖ అధికారులు పొంతన లేని సమాధానాలు చెబుతూ పట్టించుకోవడం లేదని సర్పంచి దేశిరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో గాలివాన బీభత్సానికి కరెంటు పోతే నాలుగు రోజులైన వస్తలేదని, చెట్టుకొమ్మలు కొట్టించడానికి తాను సిబ్బందిని ఇస్తానని కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని గోరుగుట్టతండా సర్పంచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఏనుగల్లు శివారు తూర్పుతండాలో సవారికుంట సుందరీకరణ పనులు 2సంవత్సరాల నుంచి చేపడుతున్నారని వారం రోజుల్లో పూర్తి చేయకుంటే సంబంధిత ఏ ఈ లు సంధ్యారాణి,ప్రశాంత్ లపై ఐబీ జిల్లా అధికారులకు కు ఫిర్యాదు చేస్తానని జడ్పీటీసీ సింగులాల్ ఏఈల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంకపాక ఊరచెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ మోహన్ రావు తహసీల్దార్ కోమి అజ్మీరా దృష్టికి తీసుకెళ్లారు.

గ్రామాల్లోని చెరువుల్లో అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామాల వీఆర్‌ఏలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు రమేశ్, వెంకన్న తహసీల్దార్ కోమి దష్టికి తీసుకెళ్లారు. పర్వతగిరిలో ఉన్న రేషన్ షాపును దౌలత్ నగర్ లో డీలర్ నిర్వహిస్తున్నాడని అట్టి రేషన్ షాపును ఇక్కడే నిర్వహించాలని ఎంపీటీసీ మహేంద్ర కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు జరగక పోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని,అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కాంటాలు నిర్వహించేలా చూడాలని ఎంపీటీసీలు రమేశ్,బోట్ల మహేంద్ర సభ దష్టికి తీసుకెళ్లారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులకు సాకులు చెప్పి తాలు, తరుగు పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సింగులాల్, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ , తహసీల్దార్ కోమి అజ్మీరా,జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్‌సర్వర్, సొసైటీ చైర్మన్లు మనోజ్ కుమార్, దేవేందర్, మార్కెట్ డైరెక్టర్లు ఏకాంతం, రతన్ రావు, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గైర్హాజరైన అధికారుల పై చర్య లేవి...?

మండలంలోని ఆయా గ్రామాల్లో పేరుకుపోతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యం తో ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సర్వ సభ్య సభ నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కానీ అధికారులు మాత్రం అందుకు భిన్నంగా మాకెందుకు లే అన్నట్లుగా కొంతమంది అధికారులు సభలకు గైర్హాజరౌతునప్పటికి వారిపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.సంబంధిత ఉన్నత అధికారులు గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు, మేధావులు,ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తెలంగాణ గురుకుల సొసైటీకి చెందిన వివిధ ఉన్నత పాఠశాలలు, కళాశాలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టలలో బోధించేందుకు ఆసక్తి గల అర్హులైన అధ్యాపకులు దరఖాస్తుచేసుకోవాలని హసన్‌పర్తి బాలికల గురుకుల విద్యాలయం ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేది సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. హైస్కూల్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ అప్లికేషన్లను హసన్‌పర్తి బాలికల గురుకుల విద్యాలయంలో అందచేయాలన్నారు. కళాశాలకు సంబంధించిన అప్లికేషన్లనుహసన్‌పర్తి బాలికల గురుకుల కళాశాలలో అందచేయాలన్నారు. బోధన అనుభవం, అకాడమిక్ రికార్డు ఆధారంగా ఎంపికచేయబడ్డ అభ్యర్థులు జూన్ 1వ తేదిన జరిగే డెమోకు హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

27న టీజీపీఏ జేఏసీ ఉమ్మడి జిల్లా సదస్సు

జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతల్ల సదానందం

నవతెలంగాణ-హసన్‌పర్తి



రేపు ఆదివారం ఉదయం 11గంటలకు హసన్‌పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల జెఏసి వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని టీజీపీఏ జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతల్ల సదానందం పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్ల, కార్మికుల జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సు మండల ప్రజాపరిషత్ కార్యాలయం హసన్‌పర్తి మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రిషన్స్, పంపు ఆపరేటర్లు, డ్రైవర్లు, సపాయి, వర్కర్స్, సిబ్బంది, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల సాధన కోసం జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా సద స్సుకు సకాలంలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర జేఏసీ చెర్మెన్ పాలడుగుల భాస్కర్, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యజ్ఞ నారాయణ, ముఖ్య సలహాదారు నల్లా రాధాకష్ణ, కో కన్వీనర్ నాయుడు, కో కన్వీనర్ చాగంటి వెంకటయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు, వర్కర్స్ హాజరుకావాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం నిల్వలు

రవాణా సమస్యతో కాంటాలు పెట్టని నిర్వాహకులు
కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతుల పడిగాపులు
తాలుపేరుతో ధాన్యం దిగుమతి చేసుకోని రైస్‌మిల్లర్లు
పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-శాయంపేట

రైతులు ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పంట సాగు చేసి, పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించడానికి వెళ్లగా నిర్వాహకులు రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేసిన టోకెన్ల ప్రకారం గన్ని సంచుల కోసం అవస్థలు పడుతుండగా, మరోవైపు లారీల సమస్యతో నిర్వాహకులు కాంటాలు పెట్టకపోవడంతో కేంద్రాల వద్ద పడి గాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది. ఎట్టకేలకు లారీల్లో ధాన్యం బస్తాలను ఎగుమతి చేస్తే తాలు పేరుతో మిల్లర్లు దిగుమతి చేసుకోవడం లేదు. ఇంత జరుగుతున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. మండలంలోని శాయంపేట, పత్తిపాక, ప్రగతిసింగారం, కాట్రపల్లి, పెద్దకోడపాక గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయగా, మైలారం, తహరాపూర్, నేరేడుపల్లి గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో, గట్లకానిపర్తి, కొప్పుల, సూర్య నాయక్ తండా గ్రామాలలో ఒడిసి ఎమ్మెస్ ఆధ్వర్యంలో, వసంతపూర్ గ్రామంలో నవయుగ సొసైటీ, రైతు సొసైటీ ఆధ్వర్యంలో మొత్తంగా 13 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ఆరబెట్టుకుంటున్నారు. గన్ని సంచుల కోసం పడరాని పాట్లు పడి సంచులు సంపాదించి ధాన్యాన్ని నింపినప్పటికీ, కేంద్రం నిర్వాహకులు లారీల కొరతతో కేవలం 1000 బస్తాల వరకు మాత్రమే తూకం వేసి మిన్నకుంటున్నారు. దీంతో కేంద్రాలలో వరి ధాన్యం నిల్వలు భారీగా పేరుకుపోతున్నాయి. లిరవాణా సమస్యతో తూకం పెట్టని నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు ధాన్యం బస్తాలను ఎగుమతి చేయడానికి ప్రభుత్వం రవాణా కాంట్రాక్ట్ టెండర్ పిలిచింది. గత మూడేళ్ల నుండి రవాణా కాంట్రాక్ట్ చేస్తున్నాడు. ఏడాది టెండర్ దక్కించుకున్న రాజేశ్వరరావు శాయంపేట, దామెర, నడికూడ మండలాలలోని ధాన్యం బస్తాలను ఎగుమతి చేస్తున్నాడు. కొనుగోలు కేంద్రంలో లోడ్ చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తీసుకెళ్లగా వేసవిలో ఉదయం, సాయంత్రం వేళల్లోనే హమాలీలు ధాన్యం దిగుమతి చేసుకుంటు ఉండడంతో, ధాన్యం దిగుమతి కావడానికి రెండు నుండి మూడు రోజులు వేచి చూడాల్సి పరిస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వెయ్యి బస్తాల వరకు తూకం వేస్తున్నారని, తూకం వేసిన బస్తాలను లారీలో ఎగుమతి చేశాకే మరొక వెయ్యి బస్తాలు తూకం వేస్తున్నారు.

దీంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద తూకం కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి ముద్దయ్యే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. లితాలు పేరుతో బస్తాలను దిగుమతి చేసుకొని రైస్ మిల్లర్లులి తూకం వేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఎలాంటి కోత లేకుండా దిగుమతి చేసుకోవాలని పరకాల ఏసీపీ శివరామయ్య రైస్ మిల్లర్లకు హెచ్చరికలు జారీ చేయడంతో తాహేరాపూర్ లోని శ్రీనివాస రైస్ మిల్లు యజమాన్యం వెంట వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నారు. రాంపూర్ లోని సూర్య తేజ రైస్ మిల్లు యజమాన్యం మాత్రం తాలు పేరుతో ధాన్యపు బస్తాలను దిగుమతి చేసుకోకపోవడమే కాక, కొనుగోలు కేంద్రాలకు తిరిగి పంపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లో వడ్లు పట్టకపోవడం వల్ల తాలు ఉన్న ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోవడం లేదని రవాణా కాంట్రాక్టర్ రాజేశ్వరరావు తెలిపారు. మండలంలోని నేరేడుపల్లి, పత్తిపాక, ప్రగతిసింగారం, దామెర మండలంలోని పసరుగొండ, కౌగిలివాయి కొనుగోలు కేంద్రాల నుండి పంపిన దాన్యం బస్తాలను రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోక ధాన్యంలో తాలు ఉందని తిరిగి పంపించినట్లు తెలిపారు. లిపట్టించుకోని అధికారులు కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం లారీల కొరతతో ఎగుమతి కాకపోవడంతో ధాన్యం నిల్వలు భారీగా పేరుకుపోయాయి. కేంద్రం నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలు ఎగుమతి అయితేనే మరల వెయ్యి నుండి 1500 వరకు నిర్వాహకులు కాంటాలు పెట్టిస్తున్నారు. రవాణా కొరతతో నిర్వాహకులు తూకం వేయకపోవడంతో రైతులు కేంద్రం వద్ద పడికాపులు కాస్తూ ఆందోళన చెందుతున్నారు.

తాలు పేరుతో రైస్ మిల్లర్లు కొర్రీలు పెడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అధికారులు కూడా రవాణా కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, ధాన్యాన్ని తిరిగి పంపిస్తున్న రైస్ మిల్లర్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అకాల వర్షాలను దష్టిలో పెట్టుకొని వెంట వెంటనే ధాన్యాన్ని తూకం వేసి రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకొని, తమ కష్టాలు తొలగించాలని రైతులు వేడుకుంటున్నారు.